


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 4, జులై 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# ఖర్గే రాక..కాంగ్రెస్‌లో కాక!

- లీడర్లలో టెన్షన్ టెన్షన్
- బహిరంగ సభ సక్సెస్ కోసం సన్నాహాలు
- పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్న నేతలు
- కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాట్లు
- దేశవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసేందుకు ఖర్గే టూర్
- పనిచేసే వాళ్లకే ప్రయారిటీ.. లేకుంటే రిటైర్మెంట్ తప్పదు
- గుజరాత్‌లో జరిగిన సమావేశంలో పార్టీ చీఫ్ సీరియస్
- ఇక్కడేం అంటారోనని అందరిలోనూ ఉత్కంఠ
- డీసీసీల పవర్స్ పెంచే యోచనలో హైకమాండ్





## రైతుల ఆదాయం రెట్టింపు లేదు

- మహారాష్ట్రలో మూడు నెలల్లో 767 రైతు ఆత్మహత్యలు
- వ్యవసాయ సాధనాలపై రేట్లు పెరిగిపోయి.
- డీజిల్, పెట్రోలు రేట్లు వ్యవసాయం రంగంపై అదనపు భారం
- రాహుల్ గాంధీ విమర్శ



అక్షర విజేత, హైదరాబాద్:

రైతుల ఆదాయన్ని రెండింతలు చేస్తున్నానని ప్రధాని మోడీ బీరాలు పలికారాన్ని, కానీ పెరిగిన ధరలు వారి ఆదాయన్ని దోపిడీ చేస్తున్నాయని రాహుల్ గాంధీ విమర్శించారు. పెంచిన డీజిల్, పెట్రోలు రేట్లు వ్యవసాయం రంగంపై అదనపు భారాన్ని మోపాయని, దీంతో అన్నదాతలపై సాగు ఖర్చు పెరిగిపోతుందని ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. విత్తనాలు, రసాయన ఎరువులు, వ్యవసాయ సాధనాలపై రేట్లు పెరిగిపోయి..సాగుదారుల కష్టానికి ఫలితం లేకుండపోతుందన్నారు.

## ఖమ్మం నగరానికి ధీటుగా మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## బీహార్‌లో ఒంటరిగానే పోటీ చేస్తాం



అక్షర విజేత,ఢిల్లీ:

త్వరలో బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికల్లో పోటీపై సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసినట్లు.. ఈ సారి బీహార్‌లో కూడా ఒంటరిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిలో ఉన్న ఆప్..అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి వింత వైఖరిని కనబరు స్తుంది. కాగా బీహార్ అసెంబ్లీ ఎన్నికలు 2025 అక్టోబర్, నవంబర్‌లో నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## మీనాక్షితో కొండా మురళీ దంపతులు భేటి

**వివాదాలపై 16 పేజీల లేఖ అందజేత**
**బిసి వర్గాలకు నేనే ప్రతినిధిని**
**రాహుల్ ను ప్రధాని చేయడమే నా ధ్యేయమన్న మురళి**



## పారిశ్రామికాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తాం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అక్షర విజేత,రంగారెడ్డి :

తెలంగాణలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడానికి ఆయా పరిశ్రమలకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాకుండా లాభదాయకంగా ఉండేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి అన్నారు.మహేశ్వరం జనరల్ పార్క్‌లో మలబార్ గ్రూపు స్థాపించిన జెమ్స్ అండ్ జ్యువెల్లరీ యూనిట్‌ను సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పారిశ్రామిక రంగం అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తామని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు.

## ఖమ్మం నగరానికి ధీటుగా మండల హెడ్‌క్వార్టర్ అభివృద్ధి





## జై భోలో అమర్‌నాథ్

### ఆధ్మాత్మిక యాత్ర ప్రారంభం

- పెద్ద ఎత్తున తరలివస్తున్న భక్తులు
- ఏర్పాట్లపై యాత్రికుల పూర్తి సంతృప్తి
- భద్రత కల్పిస్తున్న భారత సైన్యానికి, ప్రభుత్వానికి ప్రశంసలు
- కట్టుదిట్టమైన భద్రత నడుమ సాగుతున్న యాత్ర
- ఈ ఏడాది హెలికాప్టర్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత

అక్షర విజేత,అమర్‌నాథ్,

జమ్మూకశ్మీర్‌లో 36 రోజుల పాటు జరిగే పవిత్ర అమర్‌నాథ్ యాత్ర ఘనంగా ప్రారంభమైంది. దేశం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య మంచులింగాన్ని దర్శించుకునేందుకు బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వం, భారత సైన్యం కల్పించిన సౌకర్యాలు, భద్రతపై యాత్రికులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది ఏర్పాట్లు చాలా అద్భుతంగా ఉన్నాయని భక్తులు



# బీహార్‌లో ఒంటరిగానే పోటీ చేస్తాం

మొత్తం 243 నియోజకవర్గాలకు ఎన్నికలు రెండు, మూడు దశల్లో నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభం అయింది. అయితే భారత దేశ చరిత్రలో మొదటి సారి.. ఎన్నికల సంఘం బీహార్‌లో మొబైల్ యాప్ ద్వారా ఓటింగ్ సౌకర్యాన్ని పరీక్షించనుంది. ఇటీవల జరిగిన ఉపఎన్నికల్లో గుజరాత్, పంజాబ్ ల్లో ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు.

# రైతుల ఆదాయం రెట్టింపు లేదు

మహారాష్ట్రలో గడిచిన మూడు నెలల్లో 767 రైతులు ఆత్మహత్య చేసుకున్నారని. ఇవి గణాంకలు కాదని, మృతి చెందిన రైతు కుటుంబాల జీవితాలు ముక్కలైయ్యాయని వాపోయారు. మోడీ ప్రభుత్వం ఇవన్ని చూస్తు మౌనంగా ఉందని ఆయన మండిపడ్డారు. "రైతులు రోజురోజుకూ అప్పుల్లో కూరుకుపోతున్నారు. విత్తనాలు ఖరీదైనవి, ఎరువులు ఖరీదై నవి, డీజిల్ ఖరీదైనవి కానీకి ఎటువంటి హామీ లేదు. వారు రుణమాఫీని డిమాండ్ చేసిన ప్పుడు, వారిని విస్మరిస్తారు అని రాహుల్ ఆరోపించారు, "కానీ బిలియన్ల కొద్దీ ఉన్నవాళ్ళ రుణాలను మోడీ ప్రభుత్వం సులభంగా మాఫీ చేస్తుంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తా నని మోడీ హామీ ఇచ్చారు.వాస్తవమేమిటంటే దేశానికి ఆహారం అందించే వారి జీవితాలు సగానికి తగ్గి పోతున్నాయి. ఈ వ్యవస్థ నిశ్శబ్దంగా, కానీ అవిశ్రాంతంగా రైతులను చంపుతోంది, ప్రధాని తన సొంత ప్రజా ప్రచార ప్రదర్శనను చూసుకుంటూ బిజీగా ఉన్నారని విమర్శించారు.

# మీనాక్షితో కొండా మురళీ దంపతులు భేటి

అక్షర విజేత, హైదరాబాద్:

వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ వివాదాల నేపథ్యంలో కొండా మురళి. సురేఖ దంపతులు నేడు కాంగ్రెస్ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ తో భేటి అయ్యారు. తన వ్యాఖ్యలపై ఇంచార్జీ కి వివరణ ఇచ్చారు. ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ కి 16 పేజీల లేఖ సమర్పించారు. కాగా, కడియం శ్రీహరి, బసవరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలను పరోక్షంగా మురళీ విమర్శించారు. దీంతో ఆయే నేతలు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. ఈ వివాదాల నేపథ్యంలో నేడు మంత్రి కొండా సురేఖ, మురళీలు మీనాక్షిని కలసి తమ వాదనలను వినిపించారు.ఈ సందర్భంగా కొండా మురళీ మీడియాతో మాట్లాడుతూ, తాను వెనకబడిన వర్గాల ప్రతినిధినని.. నలభై నాలుగు ఏండ్ల నుంచి నా ఎపిసోడ్ నడుస్తూనే ఉందని అన్నారు.. ఒకరి గురించి నేను కామెంట్ చేయనంటూ తనకు ప్రజాబలం ఉందన్నారు.. తనకు భయపడకపోతే నాపై 23 కేసులు పెట్టకపోయేవాళు ్ళకాదన్నారు. పోటా, టడా కేసులకే తాను భయపడలేదని అన్నారు. .. వరంగల్ జిల్లా వివాదాలు ప్రస్తుతం క్రమశిక్షణ కమిటి పరిధిలో ఉన్నదని అన్నారు.. అయినా తనను రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని వివరించారు. నాయిని రాజేందర్ రెడ్డి చేసిన బొంగెం కాదు అనే వ్యాఖ్యలను ఇంచార్జి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.ఇక రేపు జరగబోయే మీటింగ్ పై చర్చించామన్నారు.. రేపు వరంగల్ నుంచి ఎంత మంది వస్తారు అనేది చర్చించామని పేర్కొన్నారు.. కాంగ్రెస్ పార్టీ నీ బ్రతికించడం, రాహుల్ గాంధీ నీ ప్రధాని చేయడం నా ఉద్దేశమని మురళీ అన్నారు. పని చేసే వాళ్లపైనే రాళ్ళు విసురుతారని పేర్కొన్నారు.. లోకల్ బాడీ ఎన్నికల్లో అన్ని కాంగ్రెస్ గెలిచేలా.. ఎమ్మెల్యేలను మళ్ళీ వరంగల్ లో గెలిపించడం నా బాధ్యత అన్నారు.తాను బీసీ కార్డు పైనే బ్రతుకుతున్నానని, రోజు 500 మంది ప్రజలకు భోజనం పెడతానని చెప్పారు. ప్రజల సమస్యలు తీర్చేందుకు ముందు ఉంటాను కాబట్టి ప్రజలు వస్తున్నారు.. ఎలాంటి గ్రూప్ రాజకీయాలతో తనకు సంబంధం లేదంటూ తన కుమార్తె ఎక్కడి నుంచి పోటీ చేయడం లేదన్నారు.

# పారిశ్రామికాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తాం

తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడం, రంగాల వారిగా పరిశ్రమలు రాణించడానికి సహకరించడంలో ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధికి తెలంగాణలో గత ప్రభుత్వాల నుంచే సానుకూల విధానాలు అమలులో ఉన్నాయని, వాటిని మరింత మెరుగైన విధానంలో తమ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు."తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్‌ను ఒక వ్యాపార నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. మహేశ్వరం ప్రాంతంలో నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచానికి అందించబోతున్నాం. 30 వేల ఎకరాల్లో ప్రపంచంలోనే అధునాతన నగరాన్ని నిర్మించబోతున్నాం.ప్రపంచ దేశాలతో పోటీ పడే నైపుణ్యం ఇక్కి యువతలో ఉంది. హైదరాబాద్ ప్రపంచంతో పోటీ పడగలదు. అందుకే ముంబయ్, బెంగుళూరు చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచ అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడాలని లక్ష్యంగా నిర్దేశించాం.రాబోవు వందేళ్ల వరకు రాష్ట్రానికి ఏమవసరమో భవిష్యత్ ప్రణాళికలతో రూపొందిస్తున్న తెంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను వచ్చే డిసెంబర్ 9న ఆవిష్కరిస్తాం. అధునాతన భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలపై సింగపూర్, ఇతర దేశాల కన్సల్టెంట్లు నిరంతరం పని చేస్తున్నారు.ఐటీ, ఫార్మా రంగాల్లో తెలంగాణ దేశంలోనే లెజెండ్‌గా నిలిచింది. దేశంలో 35 శాతం బల్క్ డ్రగ్ హైదరాబాద్ నుంచే ఉత్పత్తి అవుతోంది. ఇలాంటి ప్రాంతం నుంచి మలబార్ బంగారం యూనిట్ ప్రారంభించడంతో ఇక బంగారంలోనూ తెలంగాణ ప్రసిద్ధి చెందుతుంది.బంగారం వ్యాపారం మంచి పేరున్న మలబార్ గోల్డ్ తన యూనిట్‌ను తెలంగాణలో ప్రారంభించడం సంతోషకర పరిణామం. సరైన ప్రాంతంలో, సరైన రాష్ట్రంలో మలబార్ గోల్డ్ తన యూనిట్‌ను ప్రారంభించింది.." అని ముఖ్యమంత్రి గారు అన్నారు.ఈ యూనిట్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహమ్మద్, వైస్ చైర్మన్ అబ్దుల్ సలాంతో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

**తపస్ మండల అధ్యక్షులు మంగ నర్సింలు**

అక్షరవిజేత,పాపన్నపేట




రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పిఆర్సిని వెంటనే ప్రకటించాలని తపస్ పాపన్నపేట మండల శాఖ అధ్యక్షుడు మంగ నరసింహులు, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పాపన్నపేట మండల పరిధిలోని వివిధ పాఠశాలలు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే 53 శాతం పిఆర్సి ప్రకటించాలని, పెండింగ్ డిఎ లు చెల్లించాలని, సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ప్రవేశపెట్టాలని, ఉద్యోగులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సిఆర్పిల సమ్మె కాలపు జీతాలను ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి, తులసిరాం, రాజశేఖర్, ప్రవీణ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే రాక..కాంగ్రెస్‌లో కాక!

అక్షర విజేత, హైదరాబాద్:

చారిత్రక నేపథ్యం ఉన్న కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం హైదరాబాద్‌లో రేపు జరగనుంది. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖరే చీఫ్ గెస్ట్‌గా ఈ సమావేశానికి వస్తున్నారు. ఎల్బీ స్టేడియంలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు పార్టీ రెడీ అయ్యింది. గ్రామ, మండల, జిల్లా స్థాయి నేతలంతా ఈ సమావేశానికి రానున్నారు. ఇప్పటికే పీసీసీ నుంచి పార్టీ లీడర్లకు ఆదేశాలు అందాయి. అయితే.. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే రాకతో పార్టీలో కాస్త కాకరేపినట్టు కనిపిస్తోంది. ఇటీవల గుజరాత్‌లో ఏఐసీసీ ఆధ్వర్యంలో పార్టీ పరంగా భారీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే దేశవ్యాప్తంగా పార్టీ నేతలను ఉద్దేశించి ఇంట్రెస్టింగ్ పొలిటికల్ కామెంట్స్ చేశారు. పని చేసే వాళ్లు మాత్రమే పార్టీలో ఉండాలని.. పని చేయని వాళ్లు రిటైర్మెంట్ తీసుకోవాలని మొహమాటం లేకుండా చెప్పేశారు. ఇక పార్టీ బలోపేతంలో జిల్లా కాంగ్రెస్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషిస్తాయని, అందుకే డీసీసీ కమిటీల పవర్స్ పెంచే ఆలోచనలో ఉన్నట్లు ఖర్గే చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో జులై 4వ తేదీన హైదరాబాద్?లో జరిగే సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారోనని అందరిలోనూ టెన్షన్? నెలకొంది.

**పీఏసీ కార్యవర్గ భేటీలో దిశానిర్దేశం..**

జులై 4వ తేదీన ఉదయం గాంధీ భవన్?లో పీఏసీ (పొలిటికల్? యాక్షన్ కమిటీ) విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో నేతలకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది. పీఏసీ భేటీ అనంతరం జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో ఖర్గే పాల్గొంటారని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. ఇక.. కార్యకర్తల ఓపెన్ మీటింగ్ రేపు సాయంత్రం జరగనుంది. దేశవ్యాప్తంగా పర్యటిస్తున్న ఖర్గే అందులో భాగంగానే హైదరాబాద్ వస్తున్నట్టు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కార్యకర్తల సమావేశానికి ఈ మేరకు భారీ ఏర్పాట్లు చేశారు.గ్రామ, మండల, జిల్లా స్థాయి నేతలు ఇట్లా.. 15 వేల మంది సమా వేశానికి హాజరవుతున్నారని పీసీసీ వెల్లడించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఖర్గే ఏం మాట్లాడబోతున్నారనేది ఆ పార్టీలో ఆసక్తిగా మారింది.

**ఉప ఎన్నిక, లోకల్ ఎలక్షన్స్‌పై ఫోకస్..**

స్థానిక పంచాయతీ ఎన్నికలు , జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. స్థానిక పంచాయితీ ఎన్నికలు, గ్రేటర్ ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో 4వ తేదీన ఏఐసీసీ చీఫ్ ఖర్గే హైదరాబాద్ టూర్ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతుందని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నారనే దానిపై కూడా అందరిలో చర్చ జరుగుతోంది.

**ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం..**

హైదరాబాద్‌లో జరిగే ఖర్గే మీటింగ్ కోసం ప్లాన్ చేస్తున్న హస్తం పార్టీ హైదరాబాద్ ముఖ్యనేతలతో ఇప్పటికే సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , ఇన్‌చార్జి మంత్రి పొన్నం, రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్‌యాదవ్, ఓబీసీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, ఇతర ముఖ్యనేతలు హాజరయ్యారు. జులై 4వ తేదీన ఎల్బీ స్టేడియంలో జరిగే పార్టీ కార్యక్రమం విజయవంతం చేయాలని ముఖ్యనేతలకు దిశానిర్దేశం చేశారు. దీంతో పెద్ద ఎత్తున కార్యకర్తలను తరలించేందుకు పార్టీ లీడర్లు రెడీ అయ్యారు.

## ఖర్గేకు సీఎం రేవంత్ ఘన స్వాగతం

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పలు కార్యక్రమాల్లో శుక్రవారం ఖర్గే పాల్గొననున్నారు.



# జై భోలో అమర్‌నాథ్



ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా, భారత సైన్యం తమకు పూర్తి భద్రతా భరోసా కల్పిస్తోందని, వారి అండతోనే తాము నిర్భయంగా యాత్ర చేయగలుగుతున్నామని పలువురు యాత్రికులు తెలిపారు. ఒకప్పుడు ఉగ్రదాడుల భయంతో తక్కువ మంది వచ్చేవారని, కానీ ఇప్పుడు ప్రభుత్వం కల్పించిన భద్రతతో పెద్ద సంఖ్యలో యాత్రకు వస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు.

**తొలి బృందాల పయనం..**

బల్తాల్, పహల్గామ్ బేస్ క్యాంపుల నుంచి గురువారం ఉదయం యాత్రికుల తొలి బృందాలు బయలుదేరాయి. 5,246 మంది భక్తులతో కూడిన రెండో బృందం జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ నుంచి ప్రత్యేక భద్రతా కాన్వాయ్‌ల నడుమ కశ్మీర్ లోయకు బయలుదేరింది. అంతకుముందు, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం యాత్రను అధికారికంగా ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి అధికారులు కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా చర్యలు చేపట్టారు. భారత సైన్యం, పారామిలటరీ బలగాలతో పాటు అదనంగా 180 కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలను (%జూఝాఖీ%) మోహరించారు.

**ఒంటరిగా వెళ్లొద్దన్న అధికారులు..**

యాత్రికులు తప్పనిసరిగా భద్రతా కాన్వాయ్‌లలోనే ప్రయాణించాలని, ఒంటరిగా వెళ్లవద్దని అధికారులు కఠినమైన ఆదేశాలు జారీ చేశారు. సముద్ర మట్టానికి 3,888 మీటర్ల ఎత్తులో ఉన్న పవిత్ర గుహకు భక్తులు పహల్గామ్ లేదా బల్తాల్ మార్గాల గుండా చేరుకోవచ్చు. అయితే, ఈ ఏడాది భద్రతా కారణాల దృష్ట్యా హెలికాప్టర్ సేవలను నిలిపివేశారు. ఈ యాత్ర శ్రావణ పౌర్ణమి (రక్షా బంధన్) రోజైన ఆగస్టు 9న ముగియనుంది.

# ఖమ్మం నగరానికి ధీటుగా మండల హెడ్‌క్వార్టర్ అభివృద్ధి

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**-గత 18 నెలల కాలంలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి 1500 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు.**
**-కూసుమంచి మండలంలో 5.5 కోట్లతో జూనియర్ కళాశాల నిర్మాణం**
**-ఆర్థిక పరిస్థితి బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు**
**-కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రిపొంగులేటి**



అక్షర విజేత కూసుమంచి:

నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంత్రి, కూసుమంచి మండలంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.ధర్మతండా గ్రామంలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యాతండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం – కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ల ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వం నుండి ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్దిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూసుమంచి, నేకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు.కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అంతర్గత రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కరించామని, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు.

గత 18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచామని, రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రుణ మాఫీ చేశామని అన్నారు.గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయ లను రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. అర్హులైన పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ులుచేస్తుందన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ లోక్యా నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరానికి ధీటుగా మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి

**- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

అక్షర విజేత కూసుమంచి

కూసుమంచి : నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

కూసుమంచి మండలంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం కూసుమంచిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ధర్మతండా గ్రామంలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యాతండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం - కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వం నుండి ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్దిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు. కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అంతర్గత రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కరించామని, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు.

గత 18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు,



12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు.

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.

గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచామని, రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రుణ మాఫీ చేశామని అన్నారు.

గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయ లను రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ .... నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. అర్హులైన పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.... శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ లోక్యా నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో భారీ అగ్నిప్రమాదం

కాటేదాన్ ఇండస్ట్రీ నేతాజీ నగర్‌లో తిరుపతి రబ్బర్ ఫ్యాక్టరీలో ఎగసిపడిన మంటలు



అక్షర విజేత రాజేంద్రనగర్

మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గురువారం తెల్లవారుజామున కాటేదాన్ లోని తిరుపతి రబ్బర్ ఫ్యాక్టరీలో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురై వెంటనే బయటకు పరుగులు తీశారు. అనంతరం ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. అనంతరం సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్ చేరుకున్నాయి మంటలను అదుపు చేశాయి. అయితే ఈ ప్రమాదం ఎలా జరిగింది అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు



## అంగన్వాడీ నిర్మాణం శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



అక్షర విజేత తుర్కపల్లి

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల పరిధిలోసూక్యతండలో అంగన్వాడీ భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మేకల మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్



అక్షర విజేత వైరాః-

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామానికి చెందిన కూరాకుల నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మరణించడం వలన జరిగినవారి దశదిన కర్మ కార్యక్రమ లో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. , వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుమారులు కూరాకుల కొండయ్య కూరాకుల రాంబాబు పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదవులు గొర్రెల సంఘాల అభివృద్ధి గురించి చర్చించగా ముందుగా యాదవుల మంతా కలహాలు విమర్శలు మానుకొని ఐకమత్యంగా ఉండాలని, అసలే ఈ రోజులలో విభజించి పాలించు రాజకీయాలు జరుగుతున్నాయని, మనం ఐక్యంగా లేనప్పుడు ఎదుటివారు చులకనగా చేసి మాట్లాడే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని యాదవ సంఘాల అభివృద్ధి కార్యక్రమాల కోసం రాజకీయాలు వర్గాలకతీతంగా పాల్గొనాలని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన యాదవ సంఘాల హక్కుల కోసం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం జరిగిందని, మన జిల్లా తరఫున అఖిల భారత యాదవ మహాసభ నాయకులతోపాటు ఇతర సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారని, ఇకనుంచైనా మనమంతా ఐకమత్యంగా ఉంటే మన హక్కుల్ని సాధించుకోవచ్చని సింహాద్రి యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో గంగదేవుల నరసయ్య,బట్టు రాఘవయ్య, వాకధాని కొండలరావు ఇమ్మడి వీరభద్రం నాగనబోయిన కృష్ణ వాకధాని కోటేశ్వరరావు పొదిల రామారావు, పల్లెబోయిన శ్రీను, బంధుమిత్రులు యాదవులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన రోడ్లు ప్రమాదకరంగా మారిన గుంతలు

అక్షర విజేత కృష్ణ



కృష్ణ మండలం హిందూపూర్-కున్సి జాతీయ రహదారిపై గుంతలు ఏర్పాడటంతో ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. గుంతల్లో వర్షపు నీరు నిల్వడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. చినుకు పడితే చిత్తడిగా మారి వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రాత్రుళ్లు ప్రయాణించాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారులు రాళ్లు తేలి, గుంతలమయమైపోయాయి. అత్యంత ప్రమాదకర పరిస్థితిల్లో వాహనదారులు ప్రయాణిస్తున్నారు. నరకానికి నకళ్లుగా మారియన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి గుంతలు పూడ్చి రోడ్డుకు మరమ్మతులు చేయించాలి. వాహనదారులు కోరుతున్నారు.

## రాయికల్ లో అంగరంగ వైభవంగా “శ్రీ జగన్నాథస్వామి” రథయాత్ర



అక్షరవిజేత, రాయికల్:

ఇస్కాన్ ఆధ్వర్యంలో గురువారం రాయికల్ పట్టణంలో శ్రీజగన్నాథ స్వామి రథయాత్ర ఊరేగింపు మహెూత్సవం నిర్వహించారు. ఈ మహెూత్సవ కార్యక్రమానికి రాయికల్ మున్సిపల్ కమిషనర్ టి .మనోహర్, మాజీ పురపాలక చైర్మన్ మోర హనుమాన్లు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. రాయికల్ పట్టణంలోని స్థానిక అంగడి బజార్లో రథముపై బలభద్రుడు, సుభద్ర ,జగన్నాథ స్వాముల ఉత్సవమూర్తులను ఆశీనులను చేసి ఇస్కాన్ ప్రభుదాసులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జగన్నాథస్వామి రథయాత్ర ప్రారంభించారు. ప్రజలు భక్తి మార్గంలోనడవాలని,ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలని, భక్తి, శాంతి, సమన్వయ భావాలను సామాజిక సమగ్రతను నిత్య దైనందిన జీవితంలో అలవర్చుకుంటే శ్రీకృష్ణ భగవానుని ఆశీస్సులతో మానవాళి సుభిక్షంగా, క్షేమంగా సుఖసంతోషాలతో ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. రథయాత్ర ఊరేగింపు మహెూత్సవ కార్యక్రమంలో మండల నలుమూలల నుంచి వచ్చిన భక్తులు హరే రామా! హరే రామా! రామ రామ హరే హరే, హరే కృష్ణ! హరే కృష్ణ! కృష్ణ కృష్ణ హరే హరే, జై శ్రీ కృష్ణ !జై శ్రీ కృష్ణ! అంటూ భక్తి పారవశ్యంతో జగన్నాథస్వామి రథం ను లాగుతూ , భక్తి తన్మయత్వంతో శ్రీకృష్ణుని భజనలతో బృందనాట్యము చేస్తూ ఉండగా రథం అంగడి బజారు నుండి గాంధీచౌక్, శివాజీ విగ్రహం వరకు సాగింది. స్థానిక భక్తులకు,ప్రజలకు రాయికల్ ఇస్కాన్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు. జగన్నాథ స్వామి రథోత్సవ కార్యక్రమాన్ని రాయికల్ (పోలీస్ శాఖ) ఎస్సై సి.హెచ్. సుధీర్ రావు తన సిబ్బందితో కలిసి శాంతి భద్రతలను పర్యవేక్షించారు.



## రేపు ఎల్బి స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయండి.

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



అక్షర విజేత యాదాద్రి

రేపు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరిగే సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు.ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరయ్యే ఈ సభ కు ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున్న హాజరుకావాలన్నారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో భావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు కు వెళ్తున్న తరుణంలో రేపు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రక్షించే విధంగా, ఈ మతతత్వ శక్తుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయాలని, దేశంలో మోడీ చేస్తున్న బీసీ వ్యతిరేక విధానాన్ని ఎండగట్టాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన బీసీలకు పెద్దపీట వేసి అన్నిట్లో వారికి అవకాశాలు ఇస్తూ కేంద్రం మెడలు వచ్చి బీసీ డిక్లరేషన్ ద్వారా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో 42% శాతం రిజర్వేషన్ కల్పించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేసి ఆలోచన మేరకు రేపు ఎల్బీ స్టేడియంలో జరుగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## నేటి మల్లికార్జున ఖర్గే పాల్గొనే బహిరంగసభ ను విజయవంతం చేద్దాం!.

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపు.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**



హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, మున్సిపల్, గ్రామ, వార్డు స్థాయి అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొనే బహిరంగసభకు నేడు అనగా శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు మన నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేద్దాం అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా జూలై 4 న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులతో నిర్వహించే ఆత్మీయ సమావేశానికి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విచ్చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని జిల్లా బ్లాక్, మండల, మున్సిపల్ అధ్యక్షులు, ప్రతి గ్రామ, వార్డు కమిటీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు హాజరు కావాల్సిందిగా కోరుతున్నాను. నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు బొంగులూరు ఓఆర్ఆర్ రింగ్ రోడ్డు వద్దకు రావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## మండల కేంద్రానికి 7.75 లక్షలతో బోర్ మోటార్ల పనులు ప్రారంభం.




**అక్షర విజేత: చిగురుమామిడి:**

చిగురుమామిడి మండల కేంద్రములో గతములో జిల్లా పరిషత్ నిధులతో మంజూరు చేసిన 4 బోర్ బావుల మోటార్ల బిగింపు పనులను ప్రారంభించారు. చర్చి, ముదిరాజ్ స్మశాన వాటిక, వైకుంఠ ధామం, పల్లె ప్రకృతి వనంలలో 7.75లక్షల నిధులతో మంజూరు అయ్యాయని తెలిపారు. నీటిసమస్య తీర్చుటకు బోర్లు మంజూరు చేయించిన మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ కు, నిధులు విడుదల చేసి పొన్నం ప్రభాకర్ లకు స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## కేజీబీవీలో వంట మనిషి పోస్టుకు ధరఖాస్తు చేసుకోవాలి

**ప్రిన్సిపాల్ విజయ**

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**



పెద్దశంకరంపేటలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వంట మనిషి పోస్టుకు ధరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపల్ విజయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి, అర్హులైన వారు ఈనెలు 8వ తేదిలోపు పేటలోని కేజీబీవీలో ధరఖాస్తు 'చేసుకోవాలన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి




**అక్షర విజేత: చిగురుమామిడి**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కాన్సియస్ నెస్ క్లబ్స్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంపై మదకద్రవ్యాల దుష్ప్రభావం వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను గూర్చి ఎక్సైజ్ సీఐ భారతి వివరించారు. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులందరూ ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ముదిరాజ్ నేతలు

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్**



తెలంగాణ రాష్ట్ర వ్యవసా శాఖ మంత్రివర్యులు తూముల నాగేశ్వరరావు ని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్ముల స్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో మంత్రి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ముదిరాజ్ మహాసభ సభ్యులు గుమ్మడి మధుసూదన్ రాజు పెంటయ్య రమేష్ నరేందర్ నరసింహ వెంకటేష్ చెన్నయ్య ముదిరాజ్ శివ నరసింహ సూర్యనారాయణ మరియు బంధుమిత్రులతో కలవడం జరిగినది.

# విద్యార్థుల నమోదు శాతం పెరగాలి

**నాణ్యమైన భోజనంతో పాటు**
**నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యం**
**గణిత టీచర్ గా మారిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

గురువారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి వసతులు విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం

కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యత, ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు.

9వ తరగతి విద్యార్థులతో గణిత టీచర్ గా మారి గణిత పాఠాలు బోధించారు. దాదాపు 30 నిమిషాల పాటు గణితం ను ఎలా నేర్చుకోవాలి? ఎలా ఒడిసి పట్టాలి అని మెలకువలు నేర్పిస్తూ గణితం లో ఉన్న సిద్ధాంతాలను బోధించారు.

విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధిస్తూనే సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను చెప్పలేని సమాధానాలను స్వయంగా విద్యార్థులకు బోధించారు.విద్యార్థులలో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రేరణను కలిగించారు. విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని, వారు కృషి చేయడానికి, ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు

విద్యార్థుల సంక్షేమ కోసం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ యూనిఫామ్, టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్ అందిస్తున్నామన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని

విద్యార్థులు సంతృప్తితో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.

కలెక్టర్ పాఠశాల సందర్శన సందర్భంగా ప్రధానోపాధ్యాయులను పిలిపించి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వసతులు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులు, గత సంవత్సరం తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం.. తాసిల్దార్ శ్రీనివాస్.. ఎంపీడీవో షాకీర్ ఆలీ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

## ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలతో ప్రయాణికులకు ఇబ్బందులు

**అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై ఉన్న కొమ్మలు తొలగించాలి.**
**ఇబ్రహీంపట్నం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు ముత్యాల మహేందర్.**
**బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం.**





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శేరిగూడ నుండి ఇబ్రహీంపట్నం వరకు చెరువు కట్టకి ఇరు వైపుల ఉన్న చెట్ల బొమ్మల వల్ల వాహనదారులకు ప్రమాదకరంగా ఉంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చెరువు కట్టపై ఇరువైపులా గల రోడ్లపై ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మల వల్ల సాగర్ రహదారి మూసుకుపోతుంది అని ఇబ్రహీంపట్నం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు ముత్యాల మహేందర్ అన్నారు. ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డికి గురువారం వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మల వల్ల మూల మలుపుల వద్ద రోడ్డు సరిగ్గా కనిపించకపోవడంతో వాహనదారులకు ఇబ్బంది కరంగా మారుతుంది. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులకు ప్రయాణం నరకంగా మారింది అని, వెంటనే తగు చర్యలు చేపట్టి రోడ్డు పైకి పెరుగుతున్న చెట్ల కొమ్మలను తొలగించి ప్రమాదాలను నివారించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆడెపు రాఘవేంద్ర, బీజేవైఎం జిల్లా నాయకులు అనిల్ విజయ్, రూపక్, బీజేపీ మున్సిపల్ నాయకులు జోర్రిగల అశోక్, ఆకుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి




**అక్షర విజేత ఖమ్మం:**

ఖమ్మం ఈరోజు కలెక్టరేట్ తన ఛాంబర్ కార్యాలయంలో పనిచేస్తున్నతోటి ఉద్యోగ సిబ్బందికి ప్లాస్టిక్ నివారించే సదుద్దేశంతో నారతో తయారుచేసిన లంచ్ బ్యాగులను మరియు స్టీల్ వాటర్ బాటిల్స్.ను అందజేశారు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నియంత్రతకు కట్టుబడి ఉండి ప్లాస్టిక్. క్యారీ బ్యాగులను వాటర్ బాటిల్స్ ను వాడటం వలన వాతావరణ కాలుష్యం ఏర్పడడమే కాకుండా ఎన్నో మూగజీవాలు వాటిని తింటూ మృత్యువాత పడుతున్నాయని వాటికి కరిగే గుణం అరిగే గుణం లేనందున నీళ్లలో కలుషితమై నీటి కాలుష్యం వలన జలక్షరాలకు ముంపు వాటిల్లడమే కాకుండా భూగర్భ జలాలల్లో కూడా వ్యాపించి ఎంతోమంది అభాగ్యులు క్యాన్సర్ బారిన పడుతున్నారని ఇలాంటి ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ఏ ఒక్కరో నడుం బిగిస్తే జరిగే పని కాదని ప్రతి ఒక్కరూ ఆలోచించి ప్లాస్టిక్ ను నిర్మూలించేందుకు ప్రతి పౌరుడు నడుము బిగించాలని అప్పుడే సాధ్యపడుతుంద తెలియజేశారు ప్రతి ఒక్కరూ కూరగాయలకు వెళ్లేటప్పుడు కిరాణా సరుకులకు వెళ్లేటప్పుడు క్లాత్ సంచులను గాని నారతో తయారుచేసిన సంచులను గాని ఉపయోగించడం వలన ప్లాస్టికును నియంత్రించేందుకు ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ ఆలోచించాలని ప్రతి మానవుడు ఇలాగే ఆలోచన చేస్తే ప్లాస్టిక్ ని అరికట్టడం సాధ్యపడుతుందని అన్నారు.



## కాప్రా ప్రధాన రోడ్డుకు మరమ్మత్తులు చేయండి- శ్రీకాంత్



**అక్షర విజేత, కాప్రా:**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని ఓల్డ్ మున్సిపల్ ఆఫీసు సమీపంలోనికాప్రా ప్రధాన రహదారి నోబుల్ స్కూల్ వద్ద అస్తవ్యస్తంగా తయారైన రోడ్డును జిహెచ్ఎంసి అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శ్రీకాంత్ కోరారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని రోడ్డు మరమ్మతులు చేయాలని పాడైపోయిన ఈ రోడ్డులో ప్రయాణిస్తున్న టూ వీలర్స్ పై వెళ్లే మహిళలు తరచుగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని మరమ్మత్తులు చేపట్టాలని కోరారు..

## దేశీదారు బాటిళ్ళను ధ్వంసం చేసిన పోలీసులు

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో గత సంవత్సరం డిసెంబర్ 31న కారులో అక్రమంగా తరలిస్తుండగా రెబ్బెన పోలీసులు పట్టుకోవడం జరిగింది కాగా పట్టుబడిన మొత్తం 1, 800 దేశీదారు బాటిళ్లను రెబ్బెన పోలీసులు గురువారం జెసిబితో ధ్వంసం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రెబ్బెన పోలీసు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు



# విద్యార్థులు బాగా చదివి ఉన్నత ఫలితాలు సాధించాలి

**విద్యార్థులకు అవసరమయ్యే అన్ని వసతులను కల్పిస్తాం**
**జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలను సాధించాలని వికారాబాద్ జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్ అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వికారాబాద్ జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్ విద్యార్థులు, అధ్యాపకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాశాల అభివృద్ధికి, విద్యార్థులకు అవసరమయ్యే అన్ని వసతులను కల్పించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత ఫలితాలు సాధించాలన్నారు. ఇప్పటికే 12మంది అధ్యాపకులను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటుగా, ఆటపాటల్లో కూడా శిక్షణ ఇవ్వాలని అధ్యాపకులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన "తెలంగాణ డిగ్రీ కళాశాలల సంయుక్త కార్యదర్శి డాక్టర్ రాజేందర్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలే ఉన్నత విజయాలకు నిలయాలని, ప్రభుత్వ కళాశాలలో చదివే మీరు ఉన్నత విజయాలను సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పట్టుదల, క్రమశిక్షణ, సమయపాలన ఉంటే సాధించలేనిది లేదని, ఉన్నతమైన భవిష్యత్తుకు చదువే బలమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రభుత్వం మన మండలంలో జూనియర్ కళాశాల మంజూరు చేసి, అనుభవజ్ఞులైన 12 మంది అధ్యాపకులను నియమించడం మన దౌల్తాబాద్ అదృష్టమన్నారు. స్థానిక



పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ పిల్లలను మన కళాశాలలోనే చేర్పించవలసిందిగా సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల దౌలతాబాద్ లో ఎంపీసీ, బైపీసి, సిఇసి, హెచ్ఇసి గ్రూపులకు సంబంధించి ఇంగ్లీష్, తెలుగు మీడియం కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులకు, కళాశాలకు అవసరమైనప్పుడు తనవంతు సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డిగ్రీ కళాశాలల సంయుక్త కార్యదర్శి డా.రాజేందర్ సింగ్, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి శంకర్ నాయక్, దౌల్తాబాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరిరెడ్డి, రిటైర్డ్ ఏంఈఓ బాబుసింగ్, రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రభాకర్ సార్ గారు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధారిపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ బూర్ల లింగం అనారోగ్యంతో మృతి

అక్షరవిజేత,పాపన్నపేట



పాపన్నపేట మండలం గాంధారిపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర్ల లింగం (61) అనారోగ్యంతో మృతిచెందారు. రెండేళ్లుగా ఆయన ఉన్నత పాఠశాలలో హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్నారు. గత కొంత కాలంగా దీర్ఘకాలిక అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఆగస్టు నెలలో పదవీవిరమణ పొందాల్సి ఉంది. లింగం మృతిపట్ల ఎంఈఓ ప్రతాప్ రెడ్డి, హెచ్ఎం లు, ఉపాద్యాయులు, విద్యార్థులు సంతాపం తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారమే కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

**అన్ని శాఖల్లో ఎస్సీ వర్గీకరణను పకడ్బందీగా అమలు చేయాలి**
**జాతి జెండా పండుగగా ఎమ్మార్పీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి**
**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ**

అక్షర విజేత మహేశ్వరం

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టంలో పేర్కొన్న విధంగా గ్రూప్ -1, గ్రూప్ -2 , గ్రూప్ - 3 ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు.మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ, అధ్యక్షతన ఉద్యమ సన్నాహక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎమ్మార్పీఎస్ విజయం సాధించిందని అన్నారు. ఈ ఎస్సీ వర్గీకరణలో అన్ని శాఖల్లో రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు గెజిట్ విడుదలైన రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో కేటాయించిన గ్రూప్ -1, గ్రూప్ - 2 , గ్రూప్ - 3 ప్రకారం కులధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదని అన్నారు. దానివల్ల ప్రస్తుతం జరుగుతున్న విద్యా, ఉద్యోగ నియామకాల్లో మాదిగలు నష్టపోతున్నారని అన్నారు. కనుక ప్రభుత్వం ఈవిషయం మీద దృష్టి సారించి ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని అన్నారు. అలాగే ఎస్సీ ఉద్యోగుల ప్రమోషన్లలో కూడా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగలకు దూరం చేయాలని చూస్తే సహించబోమని అన్నారు. అన్ని విద్యారంగ నియామకాల్లో, అన్ని ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలైన తరువాతనే మాదిగ జాతికి గుర్తింపు,



గౌరవం లభించిందని అన్నారు. అందువల్ల ఎస్సీ వర్గీకరణ విజయం తరువాత జరుగుతున్న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం జూలై 7న ఘనంగా నిర్వహించాలని , జాతి జెండా పండుగగా భావించి ఎమ్మార్పీఎస్ జెండాను గ్రామ గ్రామాన ఘనంగా ఎగురవేయలని, ప్రతి గ్రామంలో ఆవిర్భావ సభలను పెద్ద ఎత్తున నిర్వహించి ఉద్యమానికి తోడ్పాటును అందించిన అన్ని కులాల పెద్దల్ని, వివిధ రాజకీయ పక్షాల నేతల్ని, ఉద్యోగస్తుల్ని సభలకు ఆహ్వానించి కృతజ్ఞతగా సన్మానించాలని కోరారు. పీడిత వర్గాలను ఏకం చేసి దేశవ్యాప్తంగా చేపట్టబోయే భవిష్యత్తు ఉద్యమ పోరాటానికి మన వర్గాలను సిద్ధం చేయాలని అందుకు నిర్మాణాత్మకంగా బలపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహా మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ, చెదురుపల్లి లింగం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, బక్కని అశోక్ మాదిగ, కొండని మహేందర్ మాదిగ, కృష్ణ మాదిగ, బక్కని శ్రీనివాస్ మాదిగ, ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, బక్కని లోకేష్ మాదిగ, సుమన్ మాదిగ, బక్కని ఠాగూర్ మాదిగాల్గొన్నారు,

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ



అక్షర విజేత. ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి

ఉట్నూర్ మండలం ఉమ్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువనాయకుడు తిత్రే గోవింద్ సోదరుడు తిత్రే జైసింగ్ ఇటీవల నాగాపూర్ సమీపంలో ద్విచక్ర వాహనంపై నుంచి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ గురువారం ఆసుపత్రికి వెళ్లి జైసింగ్ ను పరామర్శించారు.వైద్యులతో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.జైసింగ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# యువత జనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్‌ల పంపిణీ



అక్షర విజేత రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియం ముందు గల ప్రాథమిక పాఠశాలలో యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ దాతల సహకారం తో 40మంది విద్యార్థులకు మున్సిపాలిటీ కమీషనర్ రాజు చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ కు సంబంధించిన సమస్యలు చెప్పగా కమీషనర్ రాజు సమస్యల పరిష్కారం కోసం స్కూల్ చుట్టూ కంచె అలాగే గేట్ ఏర్పాటు చేస్తామని తెలపడం జరిగింది. యువత అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ మాట్లాడుతూ యువత స్వచ్ఛంద సేవా సంస్థ కు సహాయం చేస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో దాతలు గణేష్ యువత ఉపాధ్యక్షుడు వెరైటీ తిరుపతి,కార్యదర్శి కరుణాకర్ పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# రమేష్ మరణానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ నాయకులను కఠినంగా శిక్షించాలి

**- ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అన్యాయాన్ని ప్రశ్నిస్తూ నిజమైన అర్హులైన పేదలకు ఇవ్వాలని సోషల్ మీడియాలో ప్రశ్నించిన సోదరుడు ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం, చల్వాయి గ్రామానికి చెందిన చుక్కా రమేష్ ని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు సమాచారం అందించి వారి ద్వారా అతనిని బెదిరించి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న తర్వాత తదుపరి మా నాయకుడు వచ్చాక నీ సంగతి చెప్తామని బెదిరించడంతో మనస్థాపానికి భయానికి గురి అయిన చుక్కా రమేష్ ఈరోజు ఉదయం ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు చల్వాయి గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసిన హత్య అర్హులకు పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రశ్నిస్తున్న ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక దాడులు చేయడం ఆత్మహత్య చేసుకునే విధంగా మానసికంగా భయభ్రాంతులకు గురి చేయడం ములుగులో ములుగు జిల్లాలు పరిపాటిగా మారిందని అన్నారు.ఇప్పటికైనా ప్రశ్నిస్తున్న వారిపై ఇలా భౌతికదాడులు వారిని బెదిరించి మానసికంగా ఇబ్బంది పెట్టి చంపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై జిల్లా ఎస్పీ గారు జిల్లా కలెక్టర్ గారు కటినమైన చర్యలు తీసుకోవాలని దీనికి పూర్తి బాధ్యత గౌరవ జిల్లా మంత్రి సీతక్క గారు బాధ్యత వహిస్తూ పార్టీ నాయకులను పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రధాన ప్రతిపక్షంగా ఎవరైతే ప్రాణాలను కోల్పోయిన దాడులకు గురి అవుతున్న వారికి అండగా బిఆర్ఎస్ అండగా ఉంటుందని మనస్ఫూర్తిగా తెలియ జేస్తునని అన్నారు. దయచేసి యువకులు , ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు చేసిన అన్యాలను ప్రశ్నించండి కానీ ఇలా ఆత్మహత్యలకు పాల్పడ వద్దని ఏదైనా ఉంటే బ్రతికి ఉండి సాధించుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు.

నిందితులను వెంటనే అరెస్టు చేసి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని ఆ కుటుంబానికి తీరని లోటు దయచేసి జిల్లా కలెక్టర్ గారు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ శాఖ వారు రమేష్ యొక్క కాల్ డాటా ను, వాట్సాప్ చాటింగ్ అలాగే సాయంత్రం పూట వచ్చిన వారిని గుర్తించి నిష్పక్ష పాతంగా దర్యాప్తు చేసి నిందితులు ఎంతటి వారైనా ఏ స్థాయిలో ఉన్న శిక్షించాలని అలాగే వాళ్ళ వెనక ఉండి నడిపిస్తున్న నాయకులపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు.



# లింగాయపల్లి తాజా మాజీ సర్పంచ్ రాణిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం దేవేందర్ రెడ్డి

అక్షరవిజేత,పాపన్నపేట

పాపన్నపేట మండలం లింగాయపల్లి తాజా మాజీ సర్పంచ్ రాణి భర్త, ఏడుపాయల ఆలయ మాజీ డైరెక్టర్ మాదగళ్ల కిష్టయ్య ఇటీవల గుండెపోటుతో మరణించారు. గురువారం స్వర్గీయ కిష్టయ్య దశదిన కర్మ నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్ రెడ్డి స్వర్గీయ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు. తాజా మాజీ సర్పంచ్ రాణి , వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తెలంగాణ ఉద్యమం నాటి నుండి మరణించేంతవరకు బిఆర్ఎస్ పార్టీకి ఆయన చేసిన సేవ మర్చిపోలేమన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. కిష్టయ్య సేవలను కొనియాడారు. పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకట్ రామురెడ్డి, ఏడుపాయల ఆలయ మాజీ చైర్మన్ పి విష్ణువర్ధన్ రెడ్డి,సొసైటీ చైర్మన్ దత్తురాజ్, బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి జగన్, టి సోములు,నవీన్ గౌడ్, తిరుపతి రెడ్డి, అనిల్ రెడ్డి, ఆంటోనీ, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.



## టైక్వాండోలో జాతీయ పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే ధన్ పాల్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

టైక్వాండో ఫెడరేషన్ అఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గత నెల గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఎనిమిదోవ ఓపెన్ నేషనల్స్ ఛాంపియన్షిప్ లో మన జిల్లాకు మెడల్స్ సాధించిన ఆమె చూర్ టైక్వాండో అసోసియేషన్ కి చెందిన 38 క్రీడాకాలను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మెడల్స్ సత్కారించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయిలో 24 గోల్డ్ మెడల్స్,11 సిల్వర్ మెడల్స్, 3 బ్రౌన్స్ మెడల్స్ సాధించడం ఇందూర్ జిల్లాకే గర్వకారణమన్నారు. ఇందూర్ జిల్లా అంటేనే క్రీడాకారులకు పుట్టినిల్లని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన ఇందూర్ క్రీడాకారులు తెలంగాణలో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. క్రీడాకారులు క్రీడాలతో పాటు విద్యలో కూడా ఉత్తీర్ణత సాధించాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అవరోదించగలుగుతారని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సాహించేల వారికీ అండగా ఉంటానని త్వరలో మన జిల్లాలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించే క్రీడాకారులను తయారు చేసి ఇందూర్ జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకొస్తున్న టైక్వాండో మాస్టార్ ను మనోజ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు,తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సరిహద్దు వివాదం తెలకుండానే మళ్ళీ ఖబ్జాదారులు హల్ చల్



**అక్షర విజేత, దుండిగల్**

దుండిగల్ గడ్డపోతారం సరిహద్దు భూమిలో మళ్ళీ అక్రమార్కుల హల్ చల్ చేస్తున్నారని మండిపడ్డారు దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ చౌహన్ గతంలో అనేక సార్లు పోరాటం చేసి ఆపిన భూమిలో కొందరు మళ్ళీ చదును చేసి ఖబ్జాకు పాల్పడు తున్నారు సర్వే నెంబర్ 684 దుందిగల్ పరిధిలోనీ భూమి నీ డూప్లికేట్ డాకుమెంట్స్ సృష్టించి గడ్డపోతరం భూమిగా సృష్టిస్తూ ఖబ్జాకు పాల్పడుతున్నారు గతంలో తాండ వాసులు అందరు అడ్డుకున్న తరువాత ఎవరు అక్కడ రాలేదు గతంలో దుందిగల్ తహసీల్దార్ జిల్లా కలెక్టర్ మేడ్చల్ జిల్లా కి కూడా పిర్యాదు చేసాము. అప్పటి నుండి వివాదంలో ఉన్న భూమినీ ఎవరు ఎలా క్లీన్ చిట్ ఇస్తారు ఎక్కడ ఎప్పుడు సర్వేచేశారు ఆలా ఏమి జరగకుండా అక్రమం గా భూమి చదును చేస్తున్నారు కొందరు తాండ వాళ్ళు అడిగినప్పుడు కోర్టు నుండి ఆర్డర్ తెచ్చాము అని అంటున్నారనీ మేడ్చల్ జిల్లా భూమికి సంగారెడ్డి కోర్టు ఎలా క్లీన్ చిట్ ఎలా ఇస్తుంది అని తాండ వాళ్ళు నిలదియడంతో పోలీస్ అని కేసు అని బయపెడుతున్నారనీ తెలి సింది ఖబ్జా దారులపై కఠినంగా చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ ఐ దామోదర్

**అక్షర విజేత గజ్వేల్:**

దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ దామోదర్ అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో గురువారం ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మర్కూక్ ఎస్ ఐ దామోదర్ మాట్లాడుతూ ప్రజలు దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని, ఇటీవల పశువుల దొంగతనాలు ఎక్కువయ్యాయని రైతులు జాగ్రత్తగా ఉండాలని, గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.అలాగే తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి సారించాలని చెడు వ్యసనాల బారిన పడకుండా చూసుకోవాలని, సూచించారు.యువత గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు.



# వన మహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వనమహోత్సవం, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, రీఛార్జ్ స్ట్రక్చర్స్ ,స్వచ్ఛభారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షన్, శానిటేషన్, పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.

వనమహోత్సవంలో భాగంగా జిల్లాకు ఇచ్చిన 59.884 వేలు లక్ష్యాలను 18 శాఖలు సమన్వయంతో పనిచేసి ఇచ్చిన లక్ష్యాలను సెప్టెంబర్ చివరి కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా డి ఆర్ డి ఓ కు 28,870 వెలు, మున్సిపల్ శాఖకు15,532 వేలు, అటవీ శాఖకు 4,320వేలు, వ్యవసాయ శాఖకు 3,831వేలు, ఇరిగేషన్, సిఎడి శాఖలకు 2,578 వెలు కిరా కేటాయించడమైనదని వీటికి స్థలాల ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు ఉపాధి హామీ పథకం కింద ఎస్టిమేట్ జనరేట్ చేసి డి ఆర్ డి ఓ మొక్కలను పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గుర్తించిన ప్రాంతాలలో ఫిట్టింగ్ ప్లాంటేషన్ చేసి టీజీఎఫ్ ఎంఎస్ సైట్లో అప్లోడ్ చేయాలన్నారు ఎంపీడీవోలు హరితవనాలు అటవీ ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు, మండలాలలో మూడు విఐపి స్థలాలను సిద్ధం చేసుకుని ఉండాలని తెలిపారు. అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో స్థలాలు ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు నర్సరీల నుండి మొక్కలను గుర్తించిన ప్రాంతాల లో ఏ ప్రాంతానికి కేటాయించబడినవో మ్యాచింగ్ బ్యాటింగ్ ప్రక్రియ చేయాలని తెలిపారు రెవెన్యూ ప్లాంటేషన్లు మూడు అడుగుల పైన మొక్కలు నాటాలని తెలిపారు పాఠశాలలు మరియు వెల్ఫేర్ హాస్టల్లో మునగ కరివేపాకు ఉసిరి మారేడు వెలగ మొక్కలు నాటాలని కలెక్టర్ పేర్కొన్నారు ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు పల్లె ప్రకృతి వనాలలో ఉన్న గ్యాస్ లలో మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఎక్సైజ్ శాఖ వారు 94 వేల మొక్కలు లక్ష్యం కాగా వీటి కొరకు 88 ఎకరాల సొసైటీ భూములను గుర్తించడం జరిగిందని, వీటిలో ఈత తాటి మొక్కలు నాటాలని, అన్ని శాఖల అధికారులు తమకు ఇచ్చిన లక్ష్యాలను సెప్టెంబర్ కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యక్రమం వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ స్వచ్ఛభారత్ గ్రామీణ కార్యక్రమ ప్రగతిపై మండలాల వారిగా సమీక్షించారు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 20 25 కార్యక్రమంలో సంబంధించి ఆదేశాలు జారీ చేశారు. గ్రామలలో రహదారులు పరిశుభ్రత గా ఉంచాలని ,సీజనల్ వ్యాధుల పట్ల చర్యలు తీసు కోవాలన్నారు. జాతీయ పంచాయతీ అవార్డులకు సంబంధించి తొమ్మిది థీమ్స్ గురించి వివరించడం జరిగింది, పంచాయతీ ఇండెక్స్ డిఎల్పిఓ నారాయణరెడ్డి పి పి టి ద్వారా వివరించారు.ఈ కార్యక్రమం అనంతరం జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్ తెలంగాణ డి ఈ ఈ టి(డీటైల్స్) ప్లాట్ఫారం పరిశ్రమ సహకారం ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగ ఆఫర్లను పొందటంలో సహాయపడుతుంది, డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ద్వారా అభ్యర్థులకు ఉద్యోగాలను సులభతరం చేసింది యువత ఉపాధి అవకాశాలు పొందటంలో సహాయపడుతుందని కావున మండల అధికారులు మండల సమావేశాలలో దీని గురించి తెలపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వీవి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిప్యూటీ సీఈఓ శిరీష, డిపిఓ యాదయ్య ,డిఎల్పిఓ నారాయణరెడ్డి, సంబంధిత శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**ఐసాంఘికసంక్షేమ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ**




**అక్షర విజేత ఖమ్మం:-**

ఖమ్మం ఈరోజు కలెక్టరేట్. తన సాంబార్. కార్యాలయంలో పనిచేస్తున్నతోటి ఉద్యోగ సిబ్బందికి ప్లాస్టిక్ నివారించే స్వదుద్దేశంతో నారతో తయారుచేసిన లంచ్ బ్యాగులను మరియు స్టీల్ వాటర్ బాటిల్స్.ను అందజేశారు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నియంత్రతకు కట్టుబడి ఉండి ప్లాస్టిక్. క్యారీ బ్యాగులను వాటర్ బాటిల్స్ ను వాడటం వలన వాతావరణ కాలుష్యం ఏర్పడడమే కాకుండా ఎన్నో మూగజీవాలు వాటిని తింటూ మృత్యువాత పడుతున్నాయని వాటికి కరిగే గుణం అరిగే గుణం లేనందున నీళ్లలో కలుషితమై నీటి కాలుష్యం వలన జలక్షరాలకు ముంపు వాటిల్లడమే కాకుండా భూగర్భ జలాలల్లో కూడా వ్యాపించి ఎంతోమంది అభాగ్యులు క్యాన్సర్ బారిన పడుతున్నారని ఇలాంటి ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ఏ ఒక్కరో నడుం బిగిస్తే జరిగే పని కాదని ప్రతి ఒక్కరూ ఆలోచించి ప్లాస్టిక్ ను నిర్మూలించేందుకు ప్రతి పౌరుడు నడుము బిగించాలని అప్పుడే సాధ్యపడుతుంద తెలియజేశారు ప్రతి ఒక్కరూ కూరగాయలకు వెళ్లేటప్పుడు కిరాణా సరుకులకు వెళ్లేటప్పుడు క్లాత్ సంచులను గాని నారతో తయారుచేసిన సంచులను గాని ఉపయోగించడం వలన ప్లాస్టికును నియంత్రించేందుకు ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ ఆలోచించాలని ప్రతి మానవుడు ఇలాగే ఆలోచన చేస్తే ప్లాస్టిక్ ని అరికట్టడం సాధ్యపడుతుందని అన్నారు.

## మలబార్ గోల్డ్ మ్యానుఫ్యాక్టరింగ్ యూనిట్ ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**సీఎంతో పాటు కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ అండ్ ఇండస్ట్రీ మంత్రి శ్రీధర్ బాబు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,దేపా భాస్కర్ రెడ్డి**



**అక్షర విజేత మహేశ్వరం**

ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆభరణాల రిటైల్ వ్యాపార సంస్థగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్3.45 లక్షలు చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ నిర్మాణం ప్రపంచవ్యాప్తంగా 14 మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు నిర్వహిస్తున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్,ఇండియాలో 250 స్టోర్స్ తో ప్రపంచవ్యాప్తంగా 400 స్టోర్స్ నిర్వహిస్తున్న మలబార్ కంపెనీ. ఏటా 4.7 టన్నుల బంగారు ఆభరణాలు 1.8 లక్షల క్యారెట్ల వజ్రాభరణాలను ఉత్పత్తి చేసే సామర్థ్యం మహేశ్వరంలో మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు. 2,750 మంది స్కిల్ వర్కర్స్ తో మోడ్రన్ టెక్నాలజీ తో రీసెర్చ్ డెవలప్మెంట్ తో ఒకే చోట డిజైన్, ప్యూరిఫికేషన్ మ్యానుఫ్యాక్చరింగ్.

## అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్, కురుమలగూడ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మరియు పెండింగ్లో ఉన్న పనులపై ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యంగా గాంధీనగర్ నుండి నాదర్గుల్ వెళ్లే మెయిన్ రోడ్డు నిర్మాణానికి అంతరాయంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, చెట్లు నాలుగు రోజుల్లో తొలగించాలని అట్టి రోడ్డు పనులు వారం రోజుల్లో ప్రారంభించాలని విద్యుత్,ఫారెస్ట్ అధికారుల్ని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.కురుమలగూడ జే ఎన్ ఆర్ ఎం అపార్ట్మెంట్ వాసులకి త్రాగడానికి మంచినీరు అందించాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారుల్ని ఆదేశించారు.పలు అభివృద్ధి పనులు టెండర్లు పూర్తయినా ఇప్పటికీ ప్రారంభం కాని పరిస్థితిపై ఆరా తీయగా, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణమని స్పష్టమైందన్నారు. నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని, అవసరమైతే కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్త కాంట్రాక్ట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని, టెండర్ల ప్రక్రియను వేగంగా పూర్తిచేసి పనులను వెంటనే ప్రారంభించాలని, అలాగే పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ, ఫారెస్ట్, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు, మున్సిపల్ డీఈ, ఏఈలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలి పరకాల ఎమ్మెల్యే రేవూరి..!

**అక్షర విజేత, హనుమకొండ**

గురువారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో ఆత్మకూరు, దామెర, గీసుగోండ, సంగెం మండలాలకు మరియు 15వ,16వ,17వ డివిజన్ లకు చెందిన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుల సమావేశాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగనున్న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలన్నారుప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్ఠం చేయడానికి అవసరమైన చర్యలపై దిశా నిర్దేశం చేయనున్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వర్ష విపత్తును ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధం

-ప్రజల అప్రమత్తంగా ఉంటూ అధికారుల సూచనలు పాటించాలి
-జిల్లా వ్యాప్తంగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు.
-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.







అక్షర విజేత ములుగు ప్రతినిధి:

జూలై, ఆగస్టు మాసాలలో జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, జిల్లా ప్రజల అప్రమత్తంగా ఉంటూ అధికారులు సూచనలు సలహాలను పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావుల తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో 61గ్రామాలు వర్షముక్కు గురి అయ్యే అవకాశం ఉందని, 970 శితలవస్థ లో ఉన్న ఇండ్ల కుటుంబాల యజమానులను అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు భారీ వర్షాల సందర్భంగా వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, ప్రమాద స్థలాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 800 చెరువులు ఉండగా 13 చెరువుల పెద్దవి ఉన్నాయని, నీటి ప్రాణంతో నిండా చెరువులను ముందస్తుగా గమనించడం జరుగుతుందని వివరించారు.

ప్రస్తుత వర్షా కాలంలో లోతట్టు గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలో ఉండే పరిస్థితి ఉండడంతో వారికి సరిపడా నిత్యవసర సరుకుల ను ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంచుతు న్నామని, అధికారులు మొదటి హెచ్చరిక చేయగానే ఆయా గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో ఫ్లడ్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి 24 గంటల పాటు అధికారులు విధులు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేశామని, ప్రమాద పరిస్థితిలో ఉన్న 30 గ్రామాల ప్రజలకు రిస్క్ జాకెట్లను పంపిణీ చేయడంతో పాటు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను అందుబాటు లో ఉంచి నాలుగు బోట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల ను పర్యటించే పర్యాటకులు నీటి ప్రవాహాలలో దిగవద్దని, దట్టమైన అడవి ప్రాంతాలకు వెళ్ళవద్దని అన్నారు. వర్షపు విపత్తుని ఎదుర్కోవడానికి పోలీస్, అగ్నిమాపక సిబ్బంది, వైద్యశాఖ, విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశామని, లోతట్టు ప్రాంతాల లోని గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వైద్య అధికారులకు తెలిపారు. 58 పునరావాస కేంద్రాలలో 15 వేల మంది ఉండే విధంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుత వర్షాకాలంన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు.

ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం. డి. రఫిక్, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి,మండల
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్



అక్షర విజేత గజ్వేల్:

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి అన్నారు.గురువారం రోజు మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో మండల ఎంపీడీవో అశోక్ కుమార్ తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి,భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా తిర్మల్ రెడ్డి,తాండ కనకయ్య గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఉండాలని,ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చిందని,గతంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కాంగ్రెస్ హయంలోనే జరిగాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల తో కళా సహకారమవుతుందని, ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్,ఉపసర్పంచ్ పద్మ నర్సింలు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు క్రాంతికుమార్,చెక్కల మలేష్,లక్ష్మణ్,దేగల స్వామి,నర్సింలు,వెంకటస్వామి,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా అందించాలి

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-మున్నేరు నది ఖమ్మం నగరానికి ప్రమాద హెచ్చరికల ఎస్.ఓ.పి. సిద్ధం
-3 నెలల పాటు నీటి వనరుల రిపోర్టింగ్ షెడ్యూల్ తయారు చేయాలి
-విపత్తుల సన్నద్ధతపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్





అక్షర విజేత ఖమ్మం:

వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా అందించాలని, ఆ దిశగా పటిష్ట వ్యవస్థను జిల్లాలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల సన్నద్ధతపై సంబంధిత అధికారులతో గురువారం సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విపత్తుల గురించి మనకు ఎంత త్వరగా తెలిస్తే అంత త్వరగా ప్రజల సంరక్షణకు చర్యలు తీసుకోవచ్చని అన్నారు. వరద అంచనా వ్యవస్థ కట్టుదిట్టంగా పని చేయాలని, నీటి వనరుల్లో నీటి నిల్వలు, పైన ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షాలు, వస్తున్న వరద వివరాలను నీటి పారుదల శాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు.భద్రాచలంలో వరద ఉధృతి సంబంధించి పకడ్బందీ వ్యవస్థ ఉందని, భద్రాచలం వద్ద వరద వివరాలు ప్రతి గంటకు తెలుస్తాయని, ఆ దిశగా ఖమ్మం జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వరద ఉధృతి ఎప్పటికప్పుడు సమర్థవంతంగా అంచనా వేయాలని అన్నారు. తీర్థాల, మున్నేరు, ఆకేరు, తదితర వాటి వద్ద నీటి ప్రవాహం, నీటి నిల్వ ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో అవసరమైన చోట వాటర్ గేజ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గత వరదలను దృష్టిలో ఉంచుకొని మన జిల్లాకు వరద ఎంత వస్తుంది అనే సమాచారం ముందుగానే అందేలా చూడాలని, దీనికి సంబంధించి బాధ్యతలను నీటిపారుదల శాఖకు అప్పగిస్తూ మెమో జారీ చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారు చేసి, ప్రతి నీటి వనరుల పరిస్థితులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. వాటర్ గేజ్ జిల్లాలో ఎక్కడ పెట్టారు వంటి వివరాలను, రాబోయే 3 నెలల పాటు రిపోర్టింగ్ షెడ్యూల్ సిద్ధం చేసి సోమవారం నాటికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

విపత్తుల సమయంలో ప్రజలకు కమ్యూనికేషన్ చాలా వేగంగా జరగాలని అన్నారు. మున్నేరు నది ఖమ్మం నగరానికి మొదటి, రెండవ, మూడవ ప్రమాద హెచ్చరికలు ఎప్పుడు జారీ చేయాలి, ఏ హెచ్చరిక సమయంలో ఏ ప్రాంతాలు ముంపుకు గురవుతాయి, ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఎస్.ఓ.పి. సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద విపత్తు నిర్వహణ బాధ్యత అధికంగా రెవెన్యూ వ్యవస్థపై ఉంటుందని, అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న నీటి వనరులను పరిశీలించి తెగిపోకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఇ. ఎం. వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఖమ్మం ఆర్డిఓ జి. నరసింహారావు, ఇర్రిగేషన్ డి.ఇ. లు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసిల్దార్ లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్ష



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం తాటిపెల్లి గురుకుల మరియు కళాశాలలో 6,7,8 వ తరగతిలలో ఖాళీ ఉన్న సీట్ల భర్తీకి గురువారం ఎంఈఓ జయనరసింహారావు పర్యవేక్షణలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని 368 మంది విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోగా 325 విద్యార్థినిలు పరీక్షకు హాజరైనట్లుగా ప్రిన్సిపాల్ మానస తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కలిసికట్టుగా కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీకి బలం యువకులే
శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీకి యువతే బలమని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు గురువారం మోమిన్ పేట పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుభాష్ గౌడ్ సీనియర్ నాయకుడు మహమ్మద్ హేరాజ్ భాష ఆధ్వర్యంలో మోమిన్ పేట మండలానికి చెందిన బి ఆర్ఎస్ కార్యకర్తలు 70 మంది బి ఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకుల వేకిలకపాత్రా అని యువకులు తలుచుకుంటే పార్టీ అభ్యర్థులు సునాయాసంగా విజయం సాధించాలని ఆయన అన్నారు గతంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను పట్టించుకోకుండా తెలంగాణ రాష్ట్రంలో మోనార్క్ పాలన సాగించిందని బి ఆర్ఎస్ పార్టీలో కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు కవిత సంతోష్ కుమార్ ల పెట్టడమే కొనసాగిందని ఎమ్మెల్యేలను సైతం లెక్కచేయకుండా పరిపాలన సాగించాలని ఆయన ఆరోపించారు బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్లో చేరిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు బి ఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాది వార్డు సభ్యుడు చంద్రకాంత్ మైపాల్ రాజు నాగయ్య ప్రకాష్ మొగులప్ప రంజిత్ తో పాటు వారి అనుచరులు 70 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వీరందరినీ గడ్డం ప్రసాద్ కుమార్ పార్టీ కండువా లు కప్పి పార్టీలోకి స్వాగతం పలికాను ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుభాష్ గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మాజీ వార్డు సభ్యుడు హేరాజ్ భాష మోమిన్ పేట వికారాబాద్ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# భక్త రామదాసు కళాక్షేత్రం నందు చేయూత పెన్షన్స్‌పై అవగాహన కార్యక్రమం

డిఆర్డిఓమరియు డిఆర్డిఏ ఖమ్మం.

అక్షర విజేత ఖమ్మం:-

సీ.ఈ.ఓ సెర్ప్ మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం చేయూత పెన్షన్స్ పై ఒక రోజు అవగాహన కార్యక్రమం ది.03.07.2025 నాడు భక్త రామదాసు కళాక్షేత్రం నందు జిల్లా లోని అందరూ మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల యం.పీ.డీ.వోలు, పంచాయతీ సెక్రటరీలు, బిల్ కలెక్టర్లు మరియు డి.ఆర్.డి.ఏ చేయూత విభాగపు సిబ్బందితో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం లో సెర్ప్ డైరెక్టర్ గోపాలరావు చే చేయూత పెంక్షన్స్ నందు ఇనిస్టెంట్ స్పాస్, డార్మెట్ అకౌంట్స్, డెత్ అప్డేషన్, యన్.ఎఫ్.బి.ఎస్ మరియు టెక్నికల్ ఇష్యూస్ పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రముమునకు డి.ఆర్.డి.ఓ ,అడిషనల్ డి.అర్.డి.ఓ, డి.పి.ఓ, డిప్యూటీ సీఈఓ జడ్.పి.పి, సెర్ప్ ఎస్.పి.యంజరిగినది.




# బహిరంగ సభ ను విజయవంతం చేయండి

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.

అక్షర విజేత ఖమ్మం:-



ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం నందు సురేష్ నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగ ఆవశ్యకతను మారుమూల గ్రామాల్లోకి చేరవేయడమే లక్ష్యంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ ల పై బి ఆర్ ఎస్ చేసే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని సెంటిమెంట్ తో మరోమారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు.దేశంలో ఎక్కడ లేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనులు పరుగులు పెడుతూ అమలు అవుతున్నాయని 4 వ తేదీన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమం ద్వారా ఈ దేశానికి ఒక గొప్ప సందేశాన్ని ఇవ్వబోతున్నామని దాన్లో భాగంగానే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హైదరాబాద్ లో పర్యటించనున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఖమ్మం ఎం పి రామసహాయం రఘురాం రెడ్డి మరియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆధ్వార్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బూత్ స్థాయి నుంచి గ్రామ పార్టీ అధ్యక్షులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు సభకు హాజరై విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఒక ప్రకటన లో తెలిపారు.

# ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే పాల్గొనే సభను విజయవంతం చేయండి

**కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనంలో ఖర్గే ముఖాముఖి**
**తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

నేడు హైదరాబాదులో ని ఎల్బీ స్టేడియంలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. అఖిల భారత కాంగ్రెస్

కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం(నేడు) హైదరాబాద్లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించనున్న భారీసమావేశానికి సన్నాహకంగా, గురువారం వికారాబాద్ లోని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో సమావేశాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలోనిర్వహించారు .ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ఖర్గే సమావేశంస్థానిక సంస్థల ఎన్నికల్లో దిశానిర్దేశం చేయడానికిమార్గదర్శకంగా ఉంటుందని అన్నారు.నేడు సాయంత్రం 4 గంటలకు సమావేశం

ఉంటుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేస్తామని అన్నారు.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిమాట్లాడుతూ...ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీప్రకారం ప్రతి పేదవాడికి ఐదు లక్షల రూపాయలవిలువైన ఇందిరమ్మ ఇల్లు కల్పించడమే లక్ష్యమనిగ్రామాల్లో ఇందిరమ్మ కమిటీల ద్వారా ఈ పనిచేపడతాం," అని తెలిపారు.టీ పీసీసీ ఉపాధ్యక్షుడుబొంతు రామ్మోహన్ మాట్లాడుతూ ....కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలే స్థానిక సంస్థ ఎన్నికలో పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు జిల్లా వ్యాప్తంగా మొదట 3500,సెకండ్ విడతలో మరో 3500 అందిస్తామని అన్నారు.తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,... ఈ సమావేశంప్రతి కాంగ్రెస్ కార్యకర్తను పార్టీ లక్ష్యాలకుఅనుసంధానించే కార్యక్రమమని స్పష్టం చేశారు."ఇంత ప్రాముఖ్యమైన సమావేశాన్ని ఏ పార్టీఇప్పటివరకు నిర్వహించలేదు. ఖర్గే సభ ద్వారాకార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం ఉంటుంది.బీజేపీ చేస్తున్న వికృత రాజకీయాలపై పోరాటానికిసిద్ధం చేయడమే ఉద్దేశ్యమన్నారు. ఈ సమావేశంలో నారాయణ పెట్ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి,కార్యదర్శి సుబ్బారావు స్థానిక నాయకులుపాల్గొన్నారు.

# బోనాల జాతరపై కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్కు వినతి



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

కాగజ్ నగర్ పట్టణంలో నిర్వహించే బోనాల జాతర ఏర్పాట్ల పై గురువారం మున్సిపల్ కమిషనర్ రాజయ్యకు మహంకాళి అమ్మవారి ఆలయ పూజారులు వినతిపత్రం అందజేశారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలన్నారు. ఆలయానికి వచ్చే ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను పూడ్చి సౌకర్యాలు మెరుగుపర్చాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కమిషనర్ కృషి చేస్తామన్నారని వారు తెలిపారు.

# ఎన్నికల్లో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం శ్రద్ధా శుక్లా



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా బెజ్జూర్ రైతు వేదికలో గురువారం జరిగిన శిక్షణలో బూత్ లెవల్ ఆఫీసర్ల (బీఎల్ఏల) ముఖ్య బాధ్యతలపై సూచనలు ఇచ్చారు. ఓటరు జాబితా ఫారాలు సరిగ్గా పూరించడం పై అవగాహన కల్పించారు. తమ బూత్ వివరాలు పూర్తిగా తెలుసుకుని, జాగ్రత్తగా పని చేయాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో తహశీల్దార్ రామ్మోహన్ రావు, డీటీ భీమలా నాయక్ పాల్గొన్నారు.

# ప్రముఖ కవి మాల్యాశ్రీకి భోగోజు పురుషోత్తం-సముద్రమ్మ స్మారక సాహితీ పురస్కారం

**-వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు.**
**- అంతర్జాతీయ కథల, కవితల పోటీల ఫలితాలు వెల్లడి**



**అక్షర విజేత ఖమ్మం:-**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన కవి మాల్యాశ్రీకి ఈ ఏడాది భోగోజు పురుషోత్తం-సముద్రమ్మ స్మారక సాహితీ పురస్కారం-2025 అందజేయనున్నట్లు వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని వురిమళ్ల ఫౌండేషన్ కార్యాలయంలో గురువారం వారు మీడియాతో మాట్లాడారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కథల, కవితల పోటీల ఫలితాలను వెల్లడించారు. అదే సందర్భంలో ఈ ఏడాది కవి మాల్యాశ్రీకి భోగోజు పురుషోత్తం-సముద్రమ్మ స్మారక పురస్కారం-2025 అందజేయాలని నిర్వహణ కమిటీ నిర్ణయించిందన్నారు. త్వరలో జరుగబోయే ఫౌండేషన్ వార్షికోత్సవ సభలో మాల్యాశ్రీకి పురస్కారంతో పాటు పది వేల నగదు అందజేసి సత్కరించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో సాహిత్యరంగంలో విశేష కృషి చేస్తున్న సుప్రసిద్ధ కవులకు ఈ పురస్కారాన్ని ప్రతి ఏడాది అందజేస్తున్నట్లు తెలిపారు.

**వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీ విజేతలు వీరే**

వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో 5 వేల నగదు ప్రథమ బహుమతిని రంగనాథ్ సుదర్శన్(ఇల్లందు) రాసిన 'మైలంటని మహాలక్ష్మి' కథ గెలుచుకుంది. 4 వేల నగదు ద్వితీయ బహుమతిని యస్వీ కృష్ణ(హైదరాబాద్) రాసిన 'ఇంధనం' కథ గెలుచుకుంది. 3 వేల నగదు తృతీయ బహుమతిని జివి హేమతల(గుంటూరు) రాసిన 'గ్రహణం ' కథ గెలుచుకుంది. వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులను మంత్రి ప్రగడ శ్రీనివాసరావు (ఖమ్మం) రాసిన 'స్వీయ శిల్పి', పెమ్మరాజు విజయురామచంద్ర (హైదరాబాద్) రాసిన 'దక్కీ', ఎస్‌బిఎస్ శ్రీనివాస్ పోలిశెట్టి(కాకినాడ) రాసిన 'డెంజరస్ డెవిల్స్', నల్లబాటి రాఘవేంద్రరావు(హైదరాబాద్) రాసిన 'మొట్టమొదటి అడుగు', సయ్యద్ గఫార్(హైదరాబాద్) రాసిన 'షికార్' కథలు ఎంపికయ్యాయి.

**వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీ విజేతలు వీరే**

వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో 4 వేల నగదు ప్రథమ బహుమతికి చిందం రమేష్(జగిత్యాల) రాసిన 'విషాద కావ్యం' కవిత ఎంపికైంది. 3 వేల నగదు ద్వితీయ బహుమతికి పొత్తూరి సీతారామరాజు(కాకినాడ) రాసిన 'సాగనీ పయనం' కవిత ఎంపికైంది. 2 వేల నగదు తృతీయ బహుమతికి అవ్వారు శ్రీధర్‌బాబు (నెల్లూరు) రాసిన 'జూమ్ చెయ్' కవిత ఎంపికైంది. వెయ్యి రూపాయల నగదు పొందే కన్సోలేషన్ బహుమతులకు శింగ రాజు శ్రీనివాసరావు(ఒంగోలు) రాసిన 'ఆరవ శక్తి', కటుకోజ్వల రమేష్(ఖమ్మం) రాసిన 'కాలధర్మం', మామిడిశెట్టి శ్రీనివాస రావు(పశ్చిమ గోదావరి) రాసిన 'మనిషత నమై మొలకెత్తి' కవితలు ఎంపికయ్యాయి. విజేతలందరికీ త్వరలో ఖమ్మంలో జరుగ బోయే వార్షికోత్సవ సభలో బహుమతులను ప్రదానం చేయనున్నట్లు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు తెలిపారు.

# బబ్బూరి రాందాస్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లీష్ పుస్తకాల పంపిణీ

**బబ్బురి రాందాస్ గౌడ్ సేవలు అభినందనీయం   ఎస్ ఐ దామోదర్**



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బబ్బూరి రాందాస్ గౌడ్ ఇంగ్లీష్ బుక్ మెటీరియల్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ ఐ దామోదర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బబ్బూరి రాందాస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ బుక్ మెటీరియల్స్ అందజేయడం వారి సేవలు అభినందనీయం అని ప్రభుత్వ పాఠశాలకు దాతలు అండగా ఉండాలని కోరుకుంటూ చక్కని విద్యను అందిస్తున్న చేబర్తి ప్రాథమిక పాఠశాల అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. అనంతరం బబ్బూరి రాందాస్ గౌడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని దాదాపు పది సంవత్సరాలుగా చేబర్తి ప్రాథమిక పాఠశాల లో ఇంగ్లీష్ బుక్ మెటీరియల్స్ అందజేయడం జరుగుతుందని, విద్యార్థిని విద్యార్థులు చక్కగా విద్యని అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అశోక్,తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి, మాజీ కో ఆప్షన్ సభ్యులు నయీం షరీఫ్,మల్లేశం, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం నర్సింలు,అధ్యాపక బృందం,ఉమారాణి,శ్రీధర్, కమలాకర్ రెడ్డి, స్వాతి,జ్యోతి,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్..




**అక్షర విజేత దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య పంక్షన్ తెలుగుపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ బొడ్డుపల్లి బాలయ్య మనవరాలు పుట్టినరోజు వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వారి వెంట బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, బిఆర్ఎస్ మండల కార్యదర్శి చాట్ల రాములు, మైనంపల్లి ప్రవీణ్, ఓర్సు వెంకటయ్య,రామచంద్రం, బిఅర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు చేయూతనిద్దాం.

**-ఎన్జిఓ ప్రతినిధి, కోర అజిత్.**



**అక్షర విజేత,అల్లూరి జిల్లా,మారేడుమిల్లి:**

మానవ సేవయే మాధవ సేవని ప్రతి ఒక్కరు సామజిక బాధ్యత కలిగి యుండాలని ఎన్జీవో ప్రతినిధి కోర అజిత్ అన్నారు. కర్ణాటక రాష్ట్రం ధ్వని ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంగళూరులో నిర్వహించిన వర్క్ షాప్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్జీవో ప్రతినిధి అజిత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 25 ఎన్జీవో బృందాలు పాల్గొన్నాయన్నారు.ధ్వని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్లో ఎక్స్పోజర్ విజిట్ చాల ఉపయోగపడిందని చెప్పారు.బెంగళూరు లో నెలకొల్పబడిన అసోసియేషన్ ఆఫ్ పీపుల్ విత్ డిజాబిలిటీ (ఏపీడీ) అనే సంస్థ ను పర్యటించడం జరిగిందని చెప్పారు.ఈ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అనేక మందికి ఆదర్శనంగా నిలుస్తున్నాయన్నారు, అంగవైకల్యం అనేది శరీరానికి మాత్రమేనని మనసుకు కాదని ఈ సంస్థ నిరూపించిందని చెప్పారు . నేటికీ ఈ సంస్థ ద్వారా చేపడుతున్న అనేక కార్యక్రమాల ద్వారా స్వయం ఉపాధి ,వృత్తి నైపుణ్యాల శిక్షణ తరగతులు , విద్య , వైద్యం ,వివిధ రకాల శిక్షణలు ఈ సంస్థ కేవలం వికలాంగుల కొరకు చేపట్టడమనేది అభినందించాల్సిన విషయమని, అంగవైకల్యం ప్రతిభకు అడ్డుకాదని పేర్కొ న్నారు.అలాగే స్వచ్ఛంద సేవ సంస్థలు సామజిక ,సాంఘిక బాధ్యతను అలవర్చుకోవాలని చెప్పారు.ధ్వని ఫౌండేషన్ అనేది ఎన్జీవో సంస్థలకు దీక్సూసి అని కొనియాడరు.ఈ కార్యక్రమంలో పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ కన్నీడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి రాహుల్ మృతి బాధాకరం

**బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్...**

**అక్షర విజేత దేవరకొండ**

దేవరకొండ పట్టణానికి చెందిన శివరాత్రి రాజేష్ కుమారులు రాహుల్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండలో రాహుల్ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాహుల్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాహుల్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట మాజీ ఛైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పివిఎన్ రెడ్డి, వెల్లుగురి వల్లపు రెడ్డి, చింతపల్లి సుభాష్, గాజుల రాజేష్,తదితరులు ఉన్నారు.



# రాళ్ళచిట్టంపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**400 చదరపు అడుగుల కంటే తక్కువ**
**600 చదరపు అడుగుల కంటే ఎక్కువ స్థలం ఉండరాదు**
**ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలి**
**హౌజింగ్ ఏఈ సిరాజుద్దిన్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సద్వినియోగం చేసుకోవాలని హౌజింగ్ ఏఈ సిరాజుద్దిన్ అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు. గురువారం వికారాబాద్ మండల పరిచిలో గల రాళ్ళచిట్టంపల్లిలో పంచాయతీ కార్యదర్శి గోదేశి సురేష్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మహమ్మద్ ఎజాజ్, శీల నాగేష్, తలారి యాదయ్య, జంగం చంద్రకళ, లాలనోళ్ల రేణుక ఆధ్వర్యంలో ఇండ్ల నిర్మాణానికి ముగ్గు వేశారు. నాజియా బేగం భర్త లాల్ మహమ్మద్, బాదరెల్లి చాన్ పాష, జంగం సంతోష ఇంటి నిర్మాణాలకు ముగ్గు వేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హౌజింగ్ ఏఈ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు నాలుగు విడతలలో బిల్లులు వస్తాయని స్పష్టం చేశారు. బేస్మిట్ పూర్తయిన తర్వాత ఒక లక్ష రూపాయలు, లెంటల్ లెవెల్ గోడలు నిర్మాణం పూర్తయిన తర్వాత ఒక లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మాణం పూర్తయిన తర్వాత రెండు లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన ఒక లక్ష రూపాయలు, మొత్తం 5 లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలో లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్లో జమ అవుతాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన లబ్ధిదారులకు బిల్లులు రావని హెచ్చరించారు. అనంతరం హౌజింగ్ ఏఈ సిరాజుద్దిన్, కార్యదర్శి గోదేశి సురేస్ కు మహమ్మద్ ఎజాజ్ శాలువా కప్పి పూలదండతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్ శంషోద్దీన్, నాయకులు మొల్ల ఇమామొద్దీన్, అబ్దుల్ రజాక్, జంగం రాజేష్, గడ్డమీది పాష, కావలి మారుతి, దివాకర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన పాదయాత్ర




అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జై బాపు,జై భీమ్, జై సంవిధాన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విలువలను కాలరాస్తూ మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని కుటిల ప్రయత్నాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని,దాని నుండి రాజ్యాంగాన్ని, మనువాదం నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ బండారు నరస రావు సంయుక్తంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి శీలం వెంకటరామిరెడ్డి, అనుమోలు వెంకటకృష్ణ రావు,బాణాల శ్రీనివాసరావు, నంద్రు ఏసుపాదం,నంద్రు పురుషోత్తం,పెద్దమల్ల మోహన్ రావు,వేమిరెడ్డి రామిరెడ్డి, రాజీవ్ గాంధీ,సత్యనారాయణ రెడ్డి, శీలంఅక్కిరెడ్డి,జంగా పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి

బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బగ్గలి అజయ్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బగ్గలి అజయ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమాజంలో అందరికీ దమాషా ప్రకారం రిజర్వేషన్లు ఉన్నాయి.. ఎస్సీ,ఎస్టీ లకు అదే విధంగా అగ్రకుల నిరుపేదలకు కూడా వాళ్లెంతో వాళ్లకు అంత వాటా ఇచ్చి రిజర్వేషన్ ఇస్తున్నారని అన్నారు. కానీ అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుంది మాత్రం బీసీలకేనన తెలిపారు. 56 శాతం ఉన్న బీసీలకు ఇంకా 27 శాతం రిజర్వేషన్లనే కొనసాగించడం అన్యాయమన్నారు. మొన్న తెలంగాణ ప్రభుత్వం కులగణన చేయడాన్ని స్వాగతించామని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడా కులగణన చేస్తానని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏది అయితే 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు ఇవ్వాలని నిర్ణయించిందో దానిని వెంటనే కేంద్ర ప్రభుత్వం బిల్లు పెట్టి వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ రిజర్వేషన్లు రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగపరంగా ఉండాలి అని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కోయ్యాడ శంకర్ అన్నారు. 130 కులాల బీసీల్లో ఇంకా నిరుపేద రేఖకు కింద దాదాపు వంద కులాలు ఉన్నాయని,వారు అభివృద్ధి చెందాలంటే ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం 42శాతం ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసిందో దానిని కేంద్రం కూడా వెంటనే బిల్ పాస్ చేసినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుంది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో యువతకు ఇవ్వాలనుకున్న రుణాలను కూడా తొందరగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందులో కూడా బీసీలకు 42 శాతం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యాడ శంకర్, విజయ్ బసవ సాయి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి..!

మున్సిపల్ కమిషనర్ కొడారి సుష్మ ..



అక్షర విజేత , పరకాల/ హనుమకొండ

సైబర్ నేరస్థులు చేసే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరకాల మున్సిపల్ కమిషనర్ కొడారి సుష్మ సూచించారు. పరకాల పురపాలక సంఘం నుండి ఆన్లైన్ చెల్లింపుల కోసం ట్రేడ్ లైసెన్స్ పొందేందుకు, వ్యాపార లైసెన్సుల కోసం, ఇంటి పన్ను, ఇతరత్ర ఎలాంటి బకాయిల కోసం మున్సిపల్ అధికారుల నుండి ఫోన్ కాల్స్ చేయడం జరగదన్నారు. వ్యాపారస్తులు, గృహ యజమానులు అప్రమత్తంగా ఉండి మున్సిపల్ అధికారుల పేరుతో ట్రెన్ లైసెన్సు, మున్సిపల్ బకాయిలు చెల్లించాలని వచ్చే కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మున్సిపల్ శాఖ పేరుతో వచ్చే నకిలీ కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసు అధికారులను గాని, మున్సిపల్ అధికారులు కానీ సంప్రదించాలని తెలిపారు.

## లోన్ కట్టాలంటూ పలు ప్రైవేట్ బ్యాంకుల అధికారుల వేధింపులు



అక్షర విజేత ,బెల్లంపల్లి,

బెల్లంపల్లి పట్టణంలో పలు ప్రైవేట్ బ్యాంకుల అధికారులు లోన్ కట్టాలంటూ తమను వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ పలువురు మహిళలు బెల్లంపల్లి పట్టణం స్థానిక అశోక్ నగర్ బస్తీలో నిరసన తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ తాము వద్దు అని చెప్పినా తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని చెప్పి బలవంతంగా లోన్లు ఇచ్చిన అధికారులు ఇప్పుడు కొన్ని రోజులు ఆగి కడుతామని చెబితే ఇప్పుడే కట్టమంటూ ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. తమ గ్రూప్ లలో ఎవరైనా ఒక మహిళ ఏవైనా అనుకోని సమస్యల వల్ల డబ్బులు కట్టకపోతే అందర్నీ వేధిస్తూ టార్చర్ చేస్తున్నారని వాపోయారు. అధిక వడ్డీలు వసూలు చేస్తూ తమపై పెనుబారం మోపుతున్నారని, ప్రస్తుతం డబ్బులు లేవు తర్వాత కడతామని చెప్పినా వారు వినిపించుకోకుండా ఆడ వాళ్ళమని కూడా చూడకుండా ఇష్టారీతిన మాట్లాడుతూ మానసికంగా వేదనకు గురి చేస్తున్నారని తెలిపారు. మహిళలు ఒంటరిగా ఉన్న సమయంలో వచ్చి డబ్బులు కడితేనే వెళ్తామంటూ ఇబ్బంది పెడుతారని అన్నారు. డబ్బులు కట్టకుంటే చనిపోమ్మంటు బయపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు వారు స్పందించి తమకు వేధింపుల నుంచి రక్షణ కల్పించాలని వేడుకున్నారు.

## కోటగల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ ట్రైనీ కలెక్టర్ జిపిఎస్ కోటగల్లి శంకర్ భవన్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల స్థాయిని మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థులకు గణిత,ఇంగ్లీష్, ఈవీఎస్ సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులచే బ్లాక్ బోర్డ్ పై గణిత సమస్యలు ఇచ్చి అవి సాధించే విధంగా వారితోనే చేయించారు. ఇంగ్లీష్ పాఠాలను చదివించారు. చదువులో విద్యార్థులు బాగున్నారని ప్రశంసించారు. దీంతోపాటు పాఠశాలలో ఉన్న టాయిలెట్స్, కిచెన్, షెడ్డును పరిశీలించారు. విద్యార్థులకు అనుగుణంగా టాయిలెట్స్, తరగతి గదులు లేవని ఉన్న తరగతి గదులు వర్షానికి లీకేజీ అవుతున్నాయని, విద్యార్థుల కూర్చోవడానికి బెంచీలు లేవని ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్ ట్రైనింగ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ట్రైన్ కలెక్టర్ నమోదు చేసుకున్నారు. అంతకుముందు ఇదే ప్రాంగణంలో ఉన్న శంకర్ భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం కిచెన్ గార్డెన్ పరిశీలించారు. ట్రైనీ కలెక్టర్ వెంటా కాంప్లెక్స్ హెచ్ఎం మల్లేష్,డిఎస్ఓ గంగా కిషన్,పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## పాఠశాల స్థలాన్ని కబ్జా నుంచి కాపాడాలని వినతి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 1వ డివిజన్ లోని కాలూరు జడ్పీహెచ్ఎస్ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేశారని,ఈ కబ్జాల నుంచి స్కూల్ స్థలాన్ని కాపాడాలని పీడీఎస్ యు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. సుమారు 20 గజాల స్కూల్ స్థలాన్ని కబ్జా చేసి ముస్కె సంతోష్ అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టాడని తెలిపారు. వెంటనే ఆ పనులు ఆపివేయించి స్కూల్ స్థలాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్,నవీన్,వినోద్, స్రుజన్ పాల్గొన్నారు.

## కెమెరామెన్ మాడ నర్సయ్య ను పరామర్శించిన టిడబ్ల్యూజేఫ్ నేతలు



అక్షర విజేత, హనుమకొండ..

హనుమకొండ టివి5 కెమెరామెన్ (విలేఖరి )మాడ నర్సయ్య ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్ )హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి రాజు గౌడ్,ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ గురువారం రోజున ఆయన గృహంలో పరామర్శించారు. ఇటీవల హనుమకొండ పట్టణంలో ప్రమాదవశాత్తు గాయపడి చేయి విరగడంతో గార్డియన్ హాస్పిటల్ లో శస్త్ర చికిత్స చేయించుకుని హనుమకొండ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న మాడ నర్సయ్య త్వరగా కోలుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ నేతలు ఆశా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దాదాపు ఐదుగురు జర్నలిస్టులు ఆకస్మికంగా మృతి చెందడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మరికొందరు వర్కింగ్ జర్నలిస్టులు తమ విధి నిర్వహణలో ఇలా గాయాలపాలు అవుతున్నారని వీరికి ప్రైవేటు ఆసుపత్రిలో హెల్త్ కార్డులు పనిచేయకపోవడంతో సొంతంగా డబ్బులు పెట్టుకుంటున్నారని చాలామంది ఆర్థిక స్థోమత లేని జర్నలిస్టులు చాలా ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి ప్రభుత్వం వెంటనే మరణించిన జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవాలని అలాగే హెల్త్ కార్డులు పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## నేనావత్ బాలునాయక్ పుట్టినరోజు శుభాకాంక్షలు



అక్షర విజేత దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సేవాసదనంలో స్థానిక దేవరకొండ శాసనసభ్యులు మా శ్రేయోభిలాసి నేనావత్ బాలునాయక్ శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వుండి దేవరకొండను అభివృద్ధి పదములోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇస్సాక్, కార్యనిర్వాహాక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, కార్యవర్గ సభ్యులు జంపాల యాదగిరి, గుమ్మడవల్లి కోటయ్య,

ముసిని వీరయ్య, అప్పం వీరయ్య, మౌలానా, ప్రభాకర్, లక్షణాచారి తదితరులు పాలుగోన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




అక్షర విజేత బెల్లంపల్లి

బెల్లంపల్లి లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట గురుకులంలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్స్ డాక్టర్ యశ్వంత్ చంద్ర ,డాక్టర్ వంశీ విద్యార్థులు పరీక్షించి అవసరమైన మందులను అందజేశారు. అలాగే ఆప్తమాలజిస్ట్ డాక్టర్ అంజయ్య విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు అరుణ సుందరి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించమన్నారు. ప్రిన్సిపాల్ ఊటూరిసంతోష్ కుమార్ మాట్లాడుతూ వైద్య శిబిరం వల్ల విద్యార్థులు మరింత ఆరోగ్యంగా ఉండి చదువులో ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు వెళ్తారు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ ఆదర్శ వర్ధన్ రాజు, విమెన్ ఎంపవర్మెంట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర సువర్ణ , మెడికల్ కోఆర్డినేటర్ సిహెచ్ .సుదర్శన్ సభ్యులు ప్రభాకర్ ,సమ్మయ్య ,నరసయ్య మహేశ్వర్ రెడ్డి ,జయ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్లో ఈదురుగాలుల తో భారీ వర్షం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ మండలంలో గురువారం ఉదయం నుండి వాతావరణం మబ్బుగా మారింది. మధ్యాహ్నం సమయంలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. రోడ్లపై ఉన్న చిన్న వ్యాపారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన్నారు. వర్షం కారణంగా ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రోశయ్య జయంతిపై ప్రభుత్వ నిర్ణయం పట్ల నాయకుల హర్షం

అక్షర విజేత బెల్లంపల్లి



ఉమ్మడిరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని అధికా రికంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించడం పట్ల మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం సంఘం అధ్యక్షులు బాల సంతోష్. హర్షం వ్యక్తంచేశారు. బెల్లంపల్లి పట్టణంలో వారు మాట్లాడుతు కొణిజేటి రోశయ్య 16 సార్లు ఆర్థికమంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టి దేశంలోనే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఎపి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్గా పనిచేసి పార్టీలకు అతీతంగా దేశనాయకుల మన్ననలు పొందారని తెలిపారు. మహోన్నత వ్యక్తి రోశయ్య జయంతిని ఆధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసు కోవడంతోపాటు ఆయన విగ్రహాన్ని లక్షీకాపూల్ వద్ద ఈనెల 4న సిఎం రేవంత్రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించుకోవడం పట్ల వారు సంతోషం వ్యక్తంచేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏడుచర్లపల్లి గ్రామంలో ఇంటింటా ఫీవర్ సర్వే





అక్షర విజేత వాజేడు

ములుగు జిల్లా కలెక్టర్ డాక్టర్ దివాకర టీ.ఎస్.మరియు జిల్లా ఆరోగ్య అధికారి ఆదేశాలమేరకు గురువారం వాజేడు మండలం లోని పంచాయతీ ఎడిజర్లపల్లిగ్రామంలోప్రగల్లపల్లి పల్లె దవాఖాన వైద్య అధికారి గ్యానస ఆధ్వర్యంలో ముత్తారం గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగినదని,ఇంటింటికి వెళ్లి బాలింతలను,గర్భవతులను ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందనీ పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ గ్యానస తెలిపారు. అనంతరం అంగన్వాడి సెంటర్ నందు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందనీ ఈ శిబిరానికి ఏటూరు నాగారం ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్వో కోరం క్రాంతి కుమార్ సందర్శించటం జరిగిందని తెలిపారు.శిబిరంలోకనితితో ఉన్న వ్యక్తిని పరిశీలించి,సిహెచ్ఎంసి ఏటూరు నాగారం రిఫర్ చేయడం జరిగిందనీ అలాగే గ్రామస్తులకు వర్షాకాలం వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నీరు కాచి చల్లార్చినగ తాగాలని,పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, మురికికుండలలో దోమలు నివాసం లేకుండా ూసుకోవాలని,ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేయడం జరిగినదని తెలియజేశారు. అంతేకాకుండా ఏడిజెర్లపల్లి పాతూరులో వైద్య సిబ్బంది మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలోవారి సిబ్బంది మురికిగుంటలో ఆయిల్ బాల్స్ వేసి ఆశ కార్యకర్తలతో తిమో పాస్ ముందు చల్లడం జరిగిందనీ వివరించారు.ఈ యొక్క కార్యక్రమంలో

రెండు గ్రామాలలో వైద్య పరీక్షలు చేసుకున్న వారి సంఖ్య.94 కాగా గర్భవతులు ముగ్గురు. గర్భవతులను శుక్ర వారం వైద్య పరీక్షల నిమిత్తం ఏటూరి నాగారం 102 వాహనంలో ఆశా కార్యకర్త తీసుకొని వెళ్ళమని తెలిపామని అన్నారు.రక్తపూత సేకరణ,ఆర్డిటి నిర్ధారణ పరీక్షలు మరియు వాటిని నెగటివ్ గాఉన్నాయని తెలిపారు.మధుమేహం,రక్త పోటు వారికి నెలసరి మందులు అందజేసామని తెలిపారు.ఈయొక్క కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ కోరం కాంత్ కుమార్,పల్లె దవాఖాన వైద్య అధికారి గ్యానస,సబ్ యూనిటీ అధికారి వాసు, నరసింహా రావు,పంచాయతీ కార్యదర్శి కార్తీక్, మరియు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు. అంగన్వాడి టీచర్లు పాల్గొనడం జరిగిందనీ తెలియ జేశారు.

## దొంతినేని భగవంత్ రావు మృతి బాధాకరం గ్రామ ప్రజలకు తీరని లోటు



అక్షర విజేత దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం రుద్రాయిగూడెం గ్రామానికి చెందిన దొంతినేని భగవంత్ రావు మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం రుద్రాయిగూడెం గ్రామంలో భగవంత్ రావు మృత దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భగవంత్ రావు గ్రామ ప్రజలకు తీరని లోటు అని ఆయన అన్నారు. భగవంత్ రావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంత్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట మాజీ ఛైర్మన్లు మాధవరం శ్రీనివాస్ రావు, పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, టీవీఎన్ రెడ్డి, వెల్లుగురి వల్లపు రెడ్డి, మాజీ ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్ రావు,చింతపల్లి సుభాష్, రేటినేని ముత్యపు రావు, మాధవరం జనార్ధన్ రావు, ఉప్పుగంటి ప్రశాంత్ రావు,గొడుగు వెంకటయ్య,బొడ్డుపల్లి కృష్ణ,ఎర్ర యాదగిరి,నాగవరం వెంకటేశ్వర్ రావు, తండు వెంకటయ్య, పాత్లవత్ దశ్రు నాయక్,నాగవరం రాజ్, తండు చంద్రయ్య, శ్రీనివాస్ చారి,గుర్రం సురేష్,చరణ్,తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్ష పదవికి కోడూరి రమేష్ నామినేషన్.

**అధ్యక్ష బాధ్యతలు ఇస్తే అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా.**
**ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్ష పదవికి ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ నామినేషన్ వేశారు. ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న రమేష్ నామినేషన్ పత్రాలు ఏ బ్లాక్ అధ్యక్షులు పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్ రెడ్డి, పీసీసీ సభ్యులు మాజీ జడ్పీటీసీ భూపతి గాళ్ళ మహిపాల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మంకాల కరుణాకర్ కి నామినేషన్ పత్రాలు దాకలు చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మాల్ రెడ్డి రంగారెడ్డి నా మీద నమ్మకంతో ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తే నమ్మకంతో బాధ్యతతో పని చేశాను అని, ఇప్పుడు కూడా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు నా మీద నమ్మకంతో నాకు మండల అధ్యక్ష పదవి ఇస్తే మండలంలో కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటాను, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రజల్లో కి తీసుకెళ్తాము అని కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత కాంగ్రెస్ పర్టీ అభివృద్ధి కి కృషి చేశాను అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు ఏ సమస్య లు వున్నా ఎమ్మెల్యే రంగన్న సహకారంతో పరిష్కారం చేయడం జరిగింది. నా మీద నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలి అని కోరుతున్న అన్నారు.



## కాగజ్నగర్లో నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేత



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలో ఎల్లా గౌడ్ వాటర్ ట్యాంక్ వద్ద పంపింగ్ మెయిన్ పైప్ లైన్ లీకేజీ ఏర్పడిందని కమిషనర్ ఏ. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా వార్డు నంబర్లు 7, 8, 9, 10, 11, 21, 22, 23, 24 లలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందన్నారు. అత్యవసరంగా మరమ్మత్తు పనులు చేపడుతున్నందున పై వార్డుల్లో నీటి సరఫరా పునరుద్ధరణకు ఇంకా 2 రోజులు పడుతుందన్నారు.

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఘనంగా జన్మదిన వేడుకలు



అక్షర విజేత దేవరకొండ

దేవరకొండ జడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు చీరలు మరియు పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది ,చీరలు ఇచ్చినవారు కాంగ్రెస్ పార్టీ దేవరకొండ మండల కార్యదర్శి ఎరుకల అశోక్ గౌడ్, దేవరకొండ సింగల్ విండో డైరెక్టర్ వంగూరి మమత రాజు గౌడ్, దేవరకొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి యూనిస్,కొర్ర గౌతమి రామ్ సింగ్, కాంగ్రెస్ పార్టీదేవరకొండ మండల నాయకులు ఏకుల వెంకటయ్య, బచ్చనమోని కోటి యాదవ్, విఠల్ రెడ్డి,రేణు గౌడ్,జబ్బు అంజి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి సతీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ దేవరకొండ మండల అధ్యక్షులు ముకురోజు రాజు, మొయిన్,పులిజాల వెంకటయ్య,పోతురాజు ధనరాజు,హనుమంత్,తదితరులు పాల్గొన్నారు.



## నవ్యభారతి గ్లోబల్ పాఠశాలలో విద్యార్థుల పార్లమెంటరీ ఎన్నికలు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నగరంలోని నవ్యభారతి గ్లోబల్ పాఠశాలలో విద్యార్థుల పార్లమెంటరీ ఎలక్షన్స్ బుధవారం నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, ఎకో హెల్త్ కల్చరల్ పదవుల కోసం మొత్తం 14 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. తమ సామర్థ్యాన్ని, నాయకత్వ గుణాలను ప్రదర్శించేందుకు విద్యార్థులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ కె. సంతోష్ కుమార్, కరస్పాండెంట్ కే శ్రీదేవి లు మాట్లాడుతూ ఈ రకమైన ఎన్నికలు విద్యార్థులలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యత గల పౌరునిగా ఎదగాలనే లక్ష్యాన్ని నూరిపోస్తాయని అన్నారు. విద్యార్థుల ఉత్సాహం చూస్తే భవిష్యత్తులో దేశానికి మంచి నాయకులు సిద్ధమవుతారనే నమ్మకం కలుగుతోందని తెలిపారు. ఎన్నికలు పూర్తి పారదర్శకంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ మంచి భాగస్వామ్యాన్ని చూపించారు. త్వరలో ఫలితాలు ప్రకటించబడతాయని తెలిపారు. అనంతరం తమ ఓటు హక్కులను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆంటోనీ, హెచ్ఆర్ టి. లత, ఐటి వైస్ ప్రిన్సిపాల్ సుధీర్, వైస్ ప్రిన్సిపల్ సరిత ఎలక్షన్ కమిషనర్లుగా కె జానకి కర్నె ప్రతిమ , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్ష పదవికి కోడూరి రమేష్ నామినేషన్.

**అధ్యక్ష బాధ్యతలు ఇస్తే అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా.**
**ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్ష పదవికి ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ నామినేషన్ వేశారు. ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న రమేష్ నామినేషన్ పత్రాలు ఏ బ్లాక్ అధ్యక్షులు పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్ రెడ్డి, పీసీసీ సభ్యులు మాజీ జడ్పీటీసీ భూపతి గాళ్ళ మహిపాల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మంకాల కరుణాకర్ కి నామినేషన్ పత్రాలు దాకలు చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మాల్ రెడ్డి రంగారెడ్డి నా మీద నమ్మకంతో ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తే నమ్మకంతో బాధ్యతతో పని చేశాను అని, ఇప్పుడు కూడా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు నా మీద నమ్మకంతో నాకు మండల అధ్యక్ష పదవి ఇస్తే మండలంలో కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటాను, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రజల్లో కి తీసుకెళ్తాము అని కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత కాంగ్రెస్ పర్టీ అభివృద్ధి కి కృషి చేశాను అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు ఏ సమస్య లు వున్నా ఎమ్మెల్యే రంగన్న సహకారంతో పరిష్కారం చేయడం జరిగింది. నా మీద నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలి అని కోరుతున్న అన్నారు.



printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# సమయపాలన ప్రగతికి సంకేతం - సమష్టి కార్యక్రమాలు ప్రోత్సాహకరం

## తెలంగాణ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ టి. రాజేంద్ర ప్రసాద్.




**అక్షరవిజేత,జనగామ :**

సమాజంలోని వ్యవస్థలకైనా వ్యక్తులకైనా సమయపాలన పాటించడం ప్రగతికి సంకేతం అని లయన్స్ 320 మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ టి. రాజేంద్ర ప్రసాద్ అన్నారు. జూలై 2, బుధవారం రాత్రి జనగామ ఆబాద్ లయన్స్ భవన్ లో జరిగిన ఆబాద్, బి-బాయ్స్, కింగ్స్, గ్రేటర్ లయన్స్ క్లబ్బుల సంయుక్త పదవి ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. లయన్స్ క్లబ్ జనగాం ఆబాద్ ప్రస్తుత అధ్యక్షుడు డాక్టర్ పి. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జనగామ ప్రాంతంలో లయన్స్ క్లబ్ లు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు మల్టిపుల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన రెండవ రోజే జనగామకు రావడం సమిష్టి కార్యక్రమంలో పాల్గొనడం సంతోష దాయకమని ఇలాంటి సమిష్టి కార్యక్రమాల వల్ల సమయం ఆర్థిక వనరుల పొదుపు జరగలదని అంతేకాకుండా కలిసి పనిచేయడం వల్ల ఆ పని తప్పనిసరిగా సక్సెస్ అవుతుందని ఆయన అన్నారు. నూతన నాయకులుగా ప్రమాణ స్వీకారం చేసిన టీం నాయకులను ఆయన అభినందించారు.తొలుత ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కే. రాజశేఖర్ రెడ్డి ఆహుతులందరికీ స్వాగతం తెలిపారు. ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ సుధాకర్ రెడ్డి క్లబ్ సారథుల విధులు బాధ్యతల గురించి వివరించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్




క్లబ్ జనగామ ఆబాద్ అధ్యక్షుడు కే సత్యనారాయణ కార్యదర్శి పి సురేష్, కోశాధికారి ఎస్. ప్రవీణ్, బి బాయ్స్ క్లబ్ అధ్యక్షుడు కన్న శ్రీనివాస్, కార్యదర్శి బూరెడ్డి ప్రమోద్ రెడ్డి, కోశాధికారి మంగ వెంకటేశ్వర్లు, కింగ్స్ క్లబ్ అధ్యక్షుడు డా. రంజిత్ కుమార్, కార్యదర్శి డా. కనకరాజు, కోశాధికారి డా. ఏ. స్వప్న మూర్తి, గ్రేటర్ క్లబ్ అధ్యక్షుడు గూడ రాజాబోస్, కార్యదర్శి గునిగంటి రామకృష్ణ, కోశాధికారి బూడిద శ్రీనివాస్ ల తో పాటు వారి వారి కార్యవర్గ సభ్యులు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథి, ఇన్స్టలేషన్ అధికారిని పూర్వ జిల్లా గవర్నర్ లు డా. డి. లవకుమార్ రెడ్డి, కన్న పరశురాములు సభకు పరిచయం చేసారు. నూతన కార్యవర్గాల నాయకులకు అభినందనలు తెలుపుతూ గ్లోబల్ యాక్షన్ టీం జిల్లా లీడర్స్ డా. వి. శారదా దేవి, రేవూరి రమణా రెడ్డి, కుర్రేముల యాదగిరి, క్రిష్ణ జీవన్ బజాజ్, కానుగంటి సుభాష్, జి. ప్రమోద్ కుమార్ గుప్త, జిల్లా సెక్రటేరియట్ నాయకులు డా. జి. సురేశ్ కుమార్, చంద్రగిరి ప్రసాద్, మార్గం ప్రభాకర్, రీజియన్ చైర్మన్ లు రామిని శ్రీనివాసులు, చంద్రగిరి శ్రీనివాస్, జోన్ చైర్మన్ లు ఫజ్జూరి లక్ష్మీ నర్సయ్య, బుక్క బాలభర్ద్వజ్, కుతాటి ఉప్పలయ్య, బైరు వెంకటేశ్వర్లు ప్రసంగించారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా లయన్ శ్రీభాష్యం రఘు వ్యవహరించగా ప్రారంభంలో అల్లాడి ప్రభాకర్ పతాక వందన ము చదువగా చివరన నాగబండి రవీందర్ వందన సమర్పణ చేసిన ఈ వేడుకలో పూర్వ రీజియన్ చైర్మన్ లు చందుపట్ల రవీందర్ రెడ్డి, సి . ఉపేందర్ రెడ్డి, డా. సి. హెచ్. రాజమౌళి, పెద్ది వెంకట నారాయణ గౌడ్, ఏ. బిక్షపతి, శ్రీరాం శ్రీనివాస్, ఏ. నర్సిరెడ్డి, దోర్నాల వెంకటేశ్వర్లు ఇంకా పూర్వ అధ్యక్షులు ఇ. ప్రభాకర్ రెడ్డి, ఏ. మహేశ్వర్ రావు, డా. జి. సీతారాం, పి. యాదగిరి రెడ్డి, టి. వెంకట మల్లారెడ్డి, లగిశెట్టి శంకర లింగం, కిషోర్, డా. శివశంకర్ రావు, బచ్చు రమేశ్, రామిని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నూతన ఎంఇఓ మురళికి శుభాకాంక్షలు తెలియజేసిన వడుప్సవరంగల్ జోన్ కమిటీ



**వరంగల్ అక్షర విజేత**

గురువారంసాయంత్రం వడుప్స వరంగల్ జోన్ అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వరంగల్ మండల ఎం.ఈ.ఓ. గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎం. మురళి ని కార్యాలయంలో కమిటీ సభ్యులంతా మర్యాదపూర్వకంగా కలిసి బోకెఇచ్చిశాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడుప్స (ట్రస్మా) జిల్లా అధ్యక్షులు ఆడెపుశ్యామ్,జిల్లా కోశాధికారి ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్,ట్రస్మా జిల్లా సలహాదారులు కొడెం. శ్రీధర్,పొన్నోజు చక్రపాణి, జిల్లా ప్రతినిధులు ఆడెపు వెంకటేశ్వరులు,మడిపెల్లి. రాజు,ఖిలా వరంగల్ జోన్ అధ్యక్షుడు ముక్కెర. రవీందర్, వడుప్స వరంగల్ జోన్ కోశాధికారి కూరపాటి మోహన్, జోన్ సలహాదారులు కొడిమెలరవి, వడుప్స జోన్ ప్రతినిధులు నందాల.చందర్ బాబు, వి.విశ్వనాథ్, జి.ప్రవీణ్ కుమార్,డి.నర్సింహా స్వామి, కూచన విశ్వేశ్వర్, కూచన శ్రీనివాస్ తదితర కరెస్పాండెంట్స్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిరిగా నాటాలి పరకాల ఎమ్మెల్యే రేవూరి..!



**అక్షర విజేత, దామెర/ హనుమకొండ**

గురువారం దామర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గాలో అధికారులు, దర్గా పీఠాధిపతి హజ్రత్ పీర్ హాజి ముహమ్మద్ అబ్దుల్ హమీద్ షా మియ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వన మహోత్సవం లో భాగంగా మొక్కలను నాటారు. అంతకుముందు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి,వాటిని సంరక్షించే బాధ్యత తీసుకొని, భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు విరివిరిగా చెట్లను పెంచాలన్నారు. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడానికి ప్రధాన కారణం పచ్చదనం అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. మనందరం కలిసి ఈ బాధ్యతను నిర్వహిద్దాం , పచ్చని భవిష్యత్తును నిర్మిద్దాం అని అన్నారు.

## పట్టిసీమ నుండి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు విడుదల చేసిన జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు



**అక్షరవిజేత.,పట్టిసీమ:-**

కార్యక్రమంలో పాల్గొని ఆనందం వ్యక్తం చేసిన సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావుగోదావరికి వరదలు వచ్చిన నేపథ్యంలో ఈరోజు మధ్యాహ్నం పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు శాస్త్రయుక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పంపులను స్విచ్ ఆన్ చేసి గోదావరి జలాలను కృష్ణా డెల్టా కు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు రాష్ట్ర సాగునీటి సంఘాల సారథులు, సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు యార్లగడ్డ రవిబాబు, చలసాని శ్రీధర్ తదితరులు పాల్గొని సకాలంలో కృష్ణా డెల్టా కు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రెండవ సారి జూలై 3 నే గోదావరి జలాలను అందించినందుకు జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడును దుశ్యాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందచేశారు.

## ఏకు శ్రీవాణి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటా మన్నా పరకాల శాసనసభ్యులు రేవూరి..!



**అక్షర విజేత, పరకాల/ హనుమకొండ**

హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామం శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు.గత మూడు రోజుల క్రితం బాలికల వసతి గృహంలో ఉరివేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణి మృతి గల కారణాలను పాఠశాల ఉపాధ్యాయులను నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అనుకోని సంఘటన జరగడం బాధాకరమని,పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి లోపాలని గుర్తించి ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ, ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## జిఎస్టి, రెవెన్యూ వసూలు వేగవంతం చేయాలి

**సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్**



**అక్షర విజేత,పాడేరు:**

జిఎస్టి, రెవెన్యూ వసూలు వేగవంతం చేయాలని కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ వై కిరణ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాటడుతూ పరిశ్రమలు, పంచాయతి రాజ్, పర్యాటక శాఖలు వాణిజ్య పన్నుల శాఖలతో సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో సంబంధిత శాఖల సమన్వయంతో డేటా సేకరించి తనిఖీలు చేపట్టి టార్గెట్స్ అధిగమించాలన్నారు. జిల్లా, మండల అధికారులందరికి టి.డి.ఎస్ నిర్వహణపై ఒక సమావేశం నిర్వహించాలని డిటిఓకి సూచించారు.రాష్ట్ర వస్తూ సేవల పన్ను (జీఎస్టీ) రెవెన్యూ వసూళ్ల మరింత ప్రగతి సాధించాలనే ఉద్దేశంతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. జీఎస్టీ పరిధి వలయానికి వెలుపల ఉన్న వారిని పన్నుల పరిధిలోకి తీసుకురావడానికి వీలుగా జిల్లా పరిశ్రమల శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాత బకాయిదారులను తక్షణమే గుర్తించాలని, జిల్లాలో సేవల పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని, బకాయిదారుల ఆస్తులను గుర్తించడంలో జీఎస్టీ అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో పూర్తి స్థాయి కార్యాలయం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తొలిత వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ వై కిరణ్ కుమార్ నేటికీ జిల్లాలో చేపడుతున్న పనులకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో 4.5 లక్షల మంది టాక్స్ పేయర్స్ ఉన్నారన్నారు. జిల్లాకి సంబందించిన టార్గెట్స్, అచీవ్మెంట్ లపై, జిల్లాలో చేపట్టిన అడిట్, ఇన్స్పెక్షన్ ల వివరాలపై ఆరాతీశారు. ఈ సమావేశంలో వీడియో కన్ఫరెన్స్ ద్వారా పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, ఉప కమిషనర్ అపర్ణ, అసిస్టెంట్ కమీషనర్ టి. రమేష్ కుమార్ రెడ్డి, సబ్ రిజిస్ట్రేర్ కె రమేష్ కుమార్, డ్వామా పి.డి డా. విద్యాసాగర్, ఆర్అండ్బి ఇఇ బాలసుందర బాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ కె వేణుగోపాల్, జిల్లా పర్యాటక అధికారి, లీడ్ బ్యాంకు మేనేజర్, ఎంపీడీఓలు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ మున్సిపాలిటీ యువజన విభాగం అధ్యక్షునిగా రెడ్డి కోటేశ్వరరావు ఎన్నిక...

**అక్షర విజేత దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని 16వార్డుకు చెందిన రెడ్డి కోటేశ్వరరావు నుమున్సిపాలిటీ యువజన విభాగం అధ్యక్షునిగా సామజిక వేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిడాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రెడ్డి కోటేశ్వరరావు మాట్లాడుతునా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.అన్ని వార్డులలో యువజన విభాగం కమిటీ నిర్మాణం, బీసీ సమస్యలపై, బీసీలను చైతన్యం చేస్తూ,42 శాతం రిజర్వేషన్ పై ప్రభుత్వ మొండి వైఖరిని అందరికి వివరిస్తూబిసిల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు.



## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న కెటిఆర్ సేన

**రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహార్**



**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లె గ్రామానికి చెందిన ఒద్దుల రాంరెడ్డి ఇటివల కాలంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి మరణించిగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి రాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులకి మనోధైర్యం కల్పించిన బిఆర్ఎస్ పార్టి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహార్ .ఈ కార్యక్రమంలో కెటిఆర్ సేన రాష్ట్ర ప్రదాన కార్యదర్శి శిలం స్వామి, భూపాలపల్లి జిల్లా కెటిఆర్ సేన అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి ,వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ ,మహబుబాబాద్ జిల్లా అధ్యక్షులు తరుణ్ నాయక్ ,నియొజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు జిల్లా ప్రదాన కార్యదర్శి ఆశోక్ ,సొషల్ మిడియా ఇంచార్జ్ దేవేందర్ పటెల్ ,మండల అధ్యక్షులు తిరపతి,రాకేశ్ ,దిలీప్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ,

**అక్షరవిజేత., ఏలూరు:-**



యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, సత్రంపాడు లో ఈనెల 7వ తేదీ సోమవారం నుండి ఉచితంగా 18 నుండి 45 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలకు మగ్గం వర్క్ 31 రోజులు, జూట్ బ్యాగ్స్ ( జనపనార సంచులు) మహిళలకు 14 రోజులు శిక్షణ ఇవ్వబడునని సంస్థ డైరెక్టర్ ఎం. ఫణి కిషోర్ గురువారం తెలిపారు. శిక్షణా సమయంలో భోజనం మరియు హాస్టల్ వసతి పూర్తిగా ఉచితమని మరియు శిక్షణ పూర్తి చేసిన వారికి ఉచితంగా టూల్ కిట్టు ఇవ్వబడుతుందన్నారు. (శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు బ్యాంకు నుండి సర్టిఫికెట్ మరియు అర్హులైన అభ్యర్థులకు ముద్ర లోను సిఫారసు చేయబడుతుందన్నారు.) వివరముల కోసం క్రింది నంబర్లను 9948565256,9533079471, 9502723561 సంప్రదించవచ్చన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com







# దీపికా పదుకొణెకు.. అరుదైన గౌరవం

## హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్‌గా గుర్తింపు

### సినీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకం

బాలీవుడ్ భామ దీపికా పదుకొణే ఓం శాంతి ఓం సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. తన మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. బ్యాక్ టూ బ్యాక్ వరుస హిట్ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకూ తన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దీపికా.. ప్రస్తుతం అరుదైన గౌరవం పొందారు. ఆమెకు "హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ అవార్డు" లభించింది. మోషన్ పిక్చర్ క్యాటగిరీలో హాలీవుడ్ ఛాంబర్ దీపికాని ఎంపిక చేశారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హాలీవుడ్ బులేవార్డ్‌పై ఆమె పేరుతో త్వరలోనే ఒక స్టార్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇది చాలా అరుదైన అవకాశం. ప్రపంచవ్యాప్తంగా సినీ, సంగీత, టెలివిజన్, థియేటర్ రంగాల్లో ఎంతో ప్రతిష్ఠతో నిలిచే ఈ వాక్ ఆఫ్ ఫేమ్ జాబితాలో చేరడం ఒక గొప్ప గౌరవం. దీపికా ఈ గుర్తింపును పొందిన మొదటి జెనరేషన్ ఇండియన్ నటీమణుల్లో ఒకరిగా నిలిచింది.



# ఏంటి గురూజీ.. కాపీ కథలా?

## కౌంటరేసిన పూనమ్ కౌర్

### వైరల్ అవుతున్న ట్వీట్

త్రివిక్రమ్‌పూనమ్ కౌర్ మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. కొన్నేళ్లుగా వీరిద్దరి మధ్య ఉన్న దూరం, విమర్శలు, పరోక్ష సెటైర్లు ఇండస్ట్రీలో చర్చకు దారితీస్తూనే ఉన్నాయి. తాజాగా, పూనమ్ కౌర్ మరోసారి త్రివిక్రమ్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఈసారి దర్శకుడు క్రిష్ పేరు తీస్తూ ట్వీట్ చేసింది ఈ ముద్దుగుమ్మ. క్రిష్ లాంటి వారు తమ సొంత కథలపై నమ్మకంతో, అథెంటిక్‌గా సినిమాలు తీస్తారు. కానీ వారి కంటే పీఆర్ స్టంట్లు చేసే వారికి, కాపీ కథలు రాస్తున్న వారికి ఎక్కువ గుర్తింపు వస్తుంది అంటూ పరోక్షంగా త్రివిక్రమ్‌పై కామెంట్స్ చేసింది. ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది.

# సన్నీలియోన్.. కిల్లింగ్ ఎగైన్

## ఫొటోషూట్‌లో అందాల విందు.. నెటిజన్లకు కనువిందు

శృంగారతార సన్నీలియోన్ కొంతకాలంగా నటనా కెరీర్ పరంగా స్తబ్దుగా ఉంటున్నా సోషల్ మీడియాల్లో ఫొటోషూట్లతోను అభిమానులకు కనులవిందు చేస్తోంది. తాజాగా సన్నీ షేర్ చేసిన ఓ ఫొటోషూట్ ఇంటర్నెట్‌ని షేక్ చేస్తోంది. ఇది వెండి తళుకుల గౌన్. సిల్వర్ లైనింగ్ ట్రెంచ్ కోట్ తో ఒక మైమరపు. మెరుపులు మిరుమిట్లు బ్లౌజ్ దానికి సరిపోయే స్కర్ట్ ధరించిన సన్నీలియోన్ ఎంతో అందంగా కనిపిస్తోంది. తన అందాలను ఎలివేట్ చేస్తున్న ఈ బ్లౌజ్ కి తగ్గట్టే, కాంబినేషన్ లాంగ్ సిల్వర్ కోట్ ని ఎంపిక చేసుకుని మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం సన్నీ స్పెషల్ లుక్ కి సంబంధించిన ఫొటోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. సన్నీ కిల్లింగ్ ఎగైన్ అంటూ అభిమానులు ఈ ఫొటోలను వైరల్ గా షేర్ చేస్తున్నారు.





# అఖండ-2లో భజరంగి చిన్నారి

## హర్షాలికి మంచి అవకాశం

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం అఖండ-2 సినిమా చేస్తున్నారు. బోయపాటి శ్రీను డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా భారీ అంచనాలతో వస్తోంది. అఖండ-1 బ్లాక్ బస్టర్ కాగా దానికి కొనసాగింపుగా అఖండ-2 వస్తోంది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌లో గోపీ ఆచంట, రామ్ ఆచంట భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. అఖండ-2 లో కాస్టింగ్ నందమూరి ఫ్యాన్స్‌తో పాటుగా ఆడియన్స్‌ని సర్ ప్రైజ్ చేస్తుంది. సినిమాలో ప్రగ్యా జైశ్వాల్‌తో పాటు సంయుక్త మీనన్ నటిస్తోంది. ఇక లేటెస్ట్ గా సినిమాలో ఒక ఇంపార్టెంట్ రోల్ లో బాలీవుడ్ నటిని తీసుకున్నారు.

### హర్షాలికి బెస్ట్ చాన్స్..

బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ నటించిన సూపర్ హిట్ సినిమా భజరంగి భాయిజాన్ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్ట్ హర్షా లి మల్హోత్రా అఖండ 2లో ఛాన్స్ అందుకుంది. సినిమాలో ఒక మంచి పాత్రలో ఆమె నటిస్తుందని సమాచారం. దీనికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ మేకర్స్ ప్రకటించారు. అఖండ 2 లో హర్షా లి జనని అనే పాత్రలో కనిపించనుంది. చైల్డ్ ఆర్టిస్ట్ గా సల్మాన్ తో నటించిన ఆమె ఇప్పుడు అఖండ 2 లో నటించడం మూవీ లవర్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది.